సూర్య www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 8, జనవరి 2025 8 పేజీలు

# భూమాత మాడ్యూల్ పై నివేదికలు సమర్పించాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2లో



## పరిపాలనకు రిజర్వేషన్లకు
# సంబంధం లేదు

ఎమ్మెల్యే కూనంనేని

- కార్పొరేషన్ ఏర్పాటులో గిరిజన చట్టాలు అమలులోనే ఉంటాయి
- ఆధారిత అభివృద్ధికి పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం
- పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు
- కార్పొరేషన్ ఏర్పాటుతో పాల్వంచ ప్రజలకు విముక్తి
- రాష్ట్రంలోనే భద్రాద్రి జిల్లా రెండవ పారిశ్రామిక జిల్లాగా ఉంది .

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )- పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు గత 29 ఏళ్ళుగా జరగటం లేదని,కార్పొరేషన్ ఏర్పాటుతో పాల్వంచ ప్రజలకు విముక్తి కలుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు . లక్ష్మీదేవిపల్లి మండలంలోని హరిత హెూటల్ లో మంగళవారం సీపీఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు ధన్యవాదాలు తెలిపారు.కొత్తగూడెం, పాల్వంచ రెండు జంట పట్టణాలతో పాటు సుజాతనగర్ మండలంలోని 7 గ్రామపంచాయతీలతో నూతన కార్పొరేషన్ ఏర్పాటు కానున్నట్లు తెలిపారు.

2లో



# స్వరాష్ట్ర భూముల రక్షణకై ఛత్తీస్ గఢ్ ట్రైనీ బృందం తెలంగాణలో పర్యటన

మనుబోతులగూడెం ఫారెస్ట్ భూముల సందర్శన

డీఎఫ్ఓ చొరవతో తెలంగాణకు పరిశీలన బృందం రాక

మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) - మణుగూరు సబ్ డివిజనల్ అటవీశాఖ అధికారి సయ్యద్ ముక్సర్ ఆధ్వర్యంలో రేంజ్ ఆఫీసర్ ఉపేందర్ తమ సిబ్బందితో మనుబోతులగూడెం అటవీశాఖ సెక్షన్ పరిధిలో ఆక్రమణకు గురైన అటవీ భూములను ఆదివారం ఛత్తీస్ గఢ్ ట్రైనీ బృందం సందర్శించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎఫ్ కృష్ణ గౌడ్ విజ్ఞప్తి మేరకు ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా జగదల్పూర్ అటవీశాఖలో శిక్షణ పొందిన 20మంది ట్రైనీ ఫారెస్ట్ రేంజ్ అధికారుల బృందాన్ని పరిశీలనకు పంపింది. ఈ మేరకు ఆ బృందం అశ్వాపురం మండలంలోని మనుబోతులగూడెం అటవీ ప్రాంతాన్ని సునిశితంగా పరిశీలించారు.

2లో

తెలంగాణకే తలమానికంగా

# ఖమ్మం "ఖిల్లా"





- ఖిల్లా పై శరవేగంగా రోప్ వే నిర్మాణం
- పర్యాటక కేంద్రంగా ఖిల్లా గుమ్మం
- సందర్శకులను కట్టిపడేసేలా రోప్ వే
- పర్యాటకులకు కనువిందు చేసేలా సకల హంగులతో కూడిన వసతులు
- ఖిల్లా పైనే రెస్టారెంట్, మినీ థియేటర్, షాపింగ్ కాంప్లెక్స్, వ్యూ పాయింట్
- స్థలాలు టూరిజం శాఖకు అప్పగించండి
- నెలకొండపల్లి బౌద్ధ స్థూపం భక్త రామదాసు ధ్యాన మందిరం ఏర్పాట్లు
- పర్యాటక అభివృద్ధి సమీక్షలో మంత్రి "తుమ్మల"

7లో



## ఇండియా టూరిజం మ్యాప్ లో ఎర్రుపాలెం మండలానికి ప్రత్యేక స్థానం కల్పించే దిశగా పటిష్ట చర్యలు

అడవులు, గుట్టలను వినియోగిస్తూ ఎకో టూరిజం అభివృద్ధి

మండలంలోని అడవి, చెరువులే మన ఆస్తి వాటిని రక్షించాలి

ఎర్రుపాలెం మండలంలో పర్యటించి జమలాపురం అటవీ పార్క్ కు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి





6లో

## గాంధీభవనపై, బిజెపి కార్యాలయంపై జరిగిన
# దాడులను ఉపేక్షించం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:- హైదరాబాదులో గాంధీ భవన్,బిజెపి కార్యాలయాలపై జరిగిన దాడులపై ఉపేక్షించం అని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు . మంగళవారం ఎరుపాలెం పర్యటనలో భాగంగా వెంకటాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైందవ సంస్కృతి, భారతీయ సంస్కృతి గురించి బాగా గొప్పలు మాట్లాడే బిజెపి నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు, ఢిల్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రమేష్ బిదోరి గౌరవ పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ , పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడిన మాటలను భారతదేశంలో స్త్రీల పైన గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు ఖండించాలి అని అన్నారు .బిజెపి కార్యాలయం, గాంధీభవన్ పై జరిగిన దాడులను ఉపేక్షించం. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా అమలు చేస్తాం అని,ఎవరు ఎవరిపై దాడులు చేసినా చట్టం తన పని తాను చేసుకుపోతుంది అని అన్నారు. అసెంబ్లీలో కూడా ఇదే విషయాన్ని చెప్పాం అని,బిజెపి కార్యాలయంపై యువజన కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ఉప ముఖ్యమంత్రిగా నేను,పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఖండించామని అన్నారు. బిజెపి కార్యాలయంపై యువజన కాంగ్రెస్ నాయకులు కొంతమంది దాడి చేసిన విషయం పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తెలియదు అని అన్నారు .

2లో

## గాంధీభవనపై, బిజెపి కార్యాలయంపై జరిగిన దాడులను ఉపేక్షించం

మొదటి పేజీ తరువాయి

వారితో నేను ఇప్పుడే ఫోన్ లో మాట్లాడాను అని అన్నారు. కొంతమంది బిజెపి నాయకులు దాడి గురించి వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు అని, ముందుగా మీ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పండి. సంస్కృతి, సంస్కారం నేర్పండి , ప్రియాంక గాంధీ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలపై బిజెపి కేంద్ర నాయకత్వం దేశానికి క్షమాపణ చెప్పాలి అని అన్నారు .దేశ సంస్కృతిని దిగజార్చే పరిస్థితి తెచ్చినందుకు బిజెపి నాయకులు సిగ్గుపడాలి దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా, రాజీవ్ గాంధీ కుటుంబ సభ్యురాలు ప్రియాంక గాంధీ పై బిజెపి నాయకుడు... చేసిన అనుచిత వ్యాఖ్యలను దేశం పైన ప్రేమ, అభిమానం, స్త్రీల పైన గౌరవం ఉన్నవారు జీర్ణించుకోలేకపోతున్నారు అని అన్నారు .ప్రియాంక గాంధీ పట్ల బీజేపీ నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలను రెండు రోజులుగా కేంద్ర నాయకత్వం ఖండించకపోవడం విచారకరం అని అన్నారు. ప్రియాంక గాంధీ పై బిజెపి నాయకుడు చేసిన వ్యాఖ్యలను జీర్ణించుకోలేక తాత్కాలిక ఆవేశంతో కొంతమంది యువజన కాంగ్రెస్ నాయకులు బిజెపి కార్యాలయం పైన దాడి చేయడాన్ని నేను ఖండించానని అన్నారు.ఈ ఘటనను పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా ఖండించారని అన్నారు. రాజకీయ పార్టీల కార్యాలయం పై దాడులు చేయడం గాంధీ సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న కాంగ్రెస్ పార్టీ సంస్కృతి కాదు అని, అహింసా,గాంధేయ మార్గంలో ఎదుటివారి తప్పులను ఎత్తిచూపుతో ప్రజాస్వామ్యంగా ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబెట్టడమే తప్ప భౌతిక దాడులను కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎప్పుడు ప్రోత్సహించదు అన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన భావ స్వేచ్ఛ హక్కును వినియోగించుకొని తమ భావాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అన్నారు . రాజకీయ పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడాన్ని ఖండిస్తున్నాం. ఇటువంటి చర్యలకు ఏ పార్టీ కూడా పాల్పొడ కూడదని అన్నారు. పార్లమెంట్ సభ్యురాలు కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీపై మాజీ ఎంపీ, బిజెపి నాయకులు రమేష్ బిదోరి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించకుండా బిజెపి నాయకత్వం కండ్లు మూసుకొని నిద్ర పోతుందా? రెండు రోజులు అవుతున్న ఎందుకు ఖండించలేదు? బిజెపి కేంద్ర నాయకత్వం ఇప్పటికే స్పందించి రమేష్ బిదోరిని సస్పెండ్ చేసి ఉండాల్సింది.హొ కనీసం స్పందించ లేదు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని ప్రోత్సహించేలా బిజెపి కేంద్ర నాయకత్వం గాలికి వదిలేయడం తగదు అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ. దుర్గాప్రసాద్,ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి ,సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

## భూమాత మాడ్యూల్ పై నివేదికలు సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న భూమాత పోర్టల్ అమలకు ముందు మాడ్యూల్లో తలెత్తే సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి ఆయన అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి ఆర్డీవోలు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమాత మాడ్యూల్ అమలులో భాగంగా పోర్టల్ లో తలెత్తే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలకు తీసుకోవలసిన చర్యలను అందరూ తహసిల్దారులు లిఖితపూర్వకంగా నిర్దేశిత పట్టిక ద్వారా తెలియజేయాలని ఆదేశించారు. వచ్చిన సూచనలు, సలహాలను ఉన్నతాధికారులకు పంపడం ద్వారా మాడ్యూల్ లో మార్పులు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్న భూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్ఓఆర్ చట్టం, కొత్త చట్టం పై తహసిల్దార్లకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాల పరిధిలో ఉన్న అటవీ శాఖ భూముల వివరాలను అటవీ శాఖ గెజిటెడ్, రెవెన్యూ రికార్డులతో సరిచూసి ఏ సర్వే నెంబర్లలో ఎంత అటవీ భూములు ఉన్నాయో గుర్తించాలని ఆదేశించారు. దీని ద్వారా మిగిలిన ప్రభుత్వ భూములను ఎయిర్ పోర్ట్, ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్లు వంటి తదితర అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు.

## డిప్యూటీ సీఎం ను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లును మంగళవారం ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆయనను మండల కాంగ్రెస్ అధ్యక్షులు వనమా గాంధీ, యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంను శాలువాతో సత్కరించారు. అనంతరం మండలంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## పరిపాలనకు రిజర్వేషన్లకు సంబంధం లేదు – ఎమ్మెల్యే కూనంనేని

మొదటి పేజీ తరువాయి

కార్పొరేషన్‌లో ఆస్తుల విలువ పెరుగుతాయని,టాక్సులు పెరుగుతాయని కొద్ది మంది అపోహ పడుతున్నారని, భారీ మొత్తంలో టాక్స్ లు ఉండవన్నారు.విద్యార్థులకు వీసా, పాస్ పోర్ట్ పొందుటకు సులువుగా ఉంటుందన్నారు.జిల్లాలో బొగ్గు, విద్యుత్, ఖనిజాలు ఉన్నాయి కాబట్టి ఆధారిత అభివృద్ధికి పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఉంటుందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు అవుతుందన్నారు.కార్పొరేషన్ ఏర్పాటుతో గిరిజనుల రిజర్వేషన్లు కోల్పోతారని అపోహలు వద్దని,పరిపాలనకు రిజర్వేషన్లకు సంబంధం లేదని ఇందుకు ఉదాహరణ మధ్య ప్రదేశ్,ఛత్తీస్గఢ్, జార?ండ్ గిరిజన రాష్ట్రాలని,గిరిజన ప్రాంతం , గిరిజన చట్టాలు అమలులో ఉన్న రాష్ట్రాలైనప్పటికీ కార్పొరేషన్ విధానం అమలులో ఉందని వివరించారు.కార్పొరేషన్ ఏర్పాటు పాల్వంచ కు వరప్రదాయిని, ప్రజలకు విముక్తి కలుగుతుందని తెలిపారు.రిజర్వేషన్లు, గిరిజన చట్టాలకు ఎటువంటి నష్టం ఉండదు, పరిపాలనకు రిజర్వేషన్లకు సంబంధం లేదు.కొత్తగూడెం ఎయిర్పోర్ట్ ఏర్పాటు అనుకూలంగా ఉంటుందని తెలిపారు.జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, రెండు నూతన ఆర్టీసీ బస్టాండ్ ల నూతన నిర్మాణం,ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు, నూతన బొగ్గు బావుల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు, స్పోర్ట్స్ అభివృద్ధి ఇండోర్ స్టేడియం, ఐటీ హబ్ జులాజికల్ పార్క్ ఏర్పాటుకు అవకాశం ఉంటుందని ,రాష్ట్రంలోనే మన జిల్లా రెండవ పారిశ్రామిక జిల్లాగా ఉందని తెలిపారు.కొత్తగూడెం జిల్లా కేంద్రంగా ఉందని కొత్తగూడెం అభివృద్ధి జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభివృద్ధికి ముఖ్యమంత్రిని సానుకూల దృక్పథంతో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ,మాజీ జెడ్పిపి కంచర్ల చంద్రశేఖరరావు,సొసైటీ ఛైర్మెన్ మండే విరహనుమంతరావు, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు ,డి సి ఎం ఎస్ ఛైర్మెన్ కొత్వాల ,కాంగ్రెస్ నాయకులు బిక్కసాని నాగేశ్వర్రావు నాగేశ్వర్రావు,ఆళ్లమురళి ,తూము చౌదరి ,కొత్తగూడెం పురపాలక కౌన్సిలర్లు బండి నరసింహ , విజయ్ ,చారీ ,శ్రీనివాస్ రెడ్డి ,ధర్మరాజు ,భూక్యా శ్రీను , పరమేష్ యాదవ్ , మునిగడప పద్మ ,కూరపాటి విజయలక్ష్మి నాయకులు మసూద్ ,రావి రాంబాబు ,మాచర్ల శ్రీను ,కూరపాటి సుధాకర్ , సుందర్ రాజు , రామారావు ,పల్లపోతూ సాయిబాబు ,వాసిరెడ్డి మురళి ,చంద్రగిరి శ్రీనివాస్ ,అనిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర భూముల రక్షణకై ఛత్తీస్ గఢ్ ట్రైనీ బృందం తెలంగాణలో పర్యటన





మొదటి పేజీ తరువాయి

వలస గిరిజనులు పరిమితికి మించి భూములను ఒక కుటుంబం ఐదు నుంచి 30ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్ భూములను నాశనంచేసి పంట భూములుగా మల్చుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం అనేక మార్లు హెచ్చరికలు జారీ చేసినా ఫలితం లేకపోయింది. ఛత్తీస్ గఢ్ రాష్ట్రం నుంచి తెలంగాణకు వలసగా వచ్చిన ఆదివాసుల వల్ల కలిగే నష్టం ఏ విధంగా ఉంటుందోనని తమ రాష్ట్రానికి తగిన సూచనలు జారీ చేస్తూ, పరిశీలన బృందం నివేదిక ఇవ్వాలని, అంతేగాకుండా వారు స్వరాష్ట్రంలో ఉద్యోగ బాధ్యతలు ఏ విధంగా భూములను కాపాడాలని ఉద్దేశ్యంతోనే ఈ ట్రైనీ బృందం అశ్వాపురం, మణుగూరు రేంజ్ పరిధిలో అన్యాక్రాంతమైన భూములను పరిశీలన చేసేందుకు సందర్శించింది.

### ట్రైనీ బృందం చేసిన పరిశీలనలో వెల్లడైన అంశాలు

50కుటుంబాలు 1,500 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్ భూములను అన్యాక్రాంతం చేశారు. స్వాధీనం చేసుకున్న భూమి 500 ఎకరాలు మాత్రమేనని తేలింది.మనుబోతులగూడెం సెక్షన్‌లో ప్రజలు నివసిస్తోన్న ఆయా గ్రామాల్లో సుమారు 50 కుటుంబాలు వలస ఆదివాసులుగా గుర్తించారు. వీరు గత కొంతకాలంగా అడవిని దఫ దఫాలుగా నరుకుతూ భారీ వృక్షాలను సైతం నేల మట్టం చేస్తూ దట్టమైన అడవిని మైదాన ప్రాంతంగా చేసి పత్తి,మిర్చి,వరి పంటలను విస్తృతంగా పండిస్తున్నారు. దాన్ని అదనుగా చేసుకొని చుట్టు పక్కల ఉన్న అడవులను కూడా స్వాధీనం చేయడానికి వారు ముమ్మరంగాఅడవులనునరకడానికి సైతంవెనుకాడటంలేదని గ్రహించారు.

### వలస ఆదివానులతో భేటీ అయిన ట్రైనీ అధికారుల బృందం

ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో దట్టమైన అడవులు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రావడానికి గల కారణం ఏంటని గిరిజన భాషలో వారిని క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నక్సలైట్ల ప్రభావం ఉన్న ప్రాంతాల్లో అటు పోలీసుల మధ్య, వారి మధ్య తట్టుకోలేకనే ఈ ప్రాంతానికి వచ్చామని కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారు. స్వచ్ఛందంగానే వారు కొంత భూమిని అధికారులకు అప్పగించారు. వలన ఆదివాసులు అడవిని ఆక్రమణకు చేస్తోన్న భూమిలో నుంచి 50 కుటుంబాలకు ప్రతి ఒక్కరికి తమ జీవనానికి సరిపోను ఐదు నుంచి పదెకరాలు సాగు చేసుకుంటున్నారని తేటతెల్లమైంది. రాష్ట్ర ప్రభుత్వం అడవులు కాపాడాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఎంక్రోజ్మెంట్ అయినా భూముల నుండి రీట్రై చేసి ప్లాంటేషన్ వేయటానికి కందకా (ట్రెంచ్)లు కొట్టించారు. భూములు స్వాధీనం చేసుకోవడానికి ట్రెంచ్ లు కొట్టించామని, ఎఫ్ఆర్వో ఉపేందర్, ఎఫ్ఎస్ఓ నాగరాజు తెలియజేశారు.

### జిల్లాలో 50వేల ఎకరాలు వలన ఆదివానులతోనే అడవి వినాశనం :

ఇదే రీతిలో అడవిని ఆక్రమిస్తే పర్యావరణానికి పెనుముప్పుగా మారనుందని, రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోకపోతే, మానవ మనుగడకే పెను ప్రమాదం ఏర్పడుతుందని, పర్యావరణం కలుషితమై ప్రాణానికి ముప్పు వాటిల్లే పరిస్థితి ఉందని, ఈ విషయాన్ని ఈ పరిశీలన బృందం తన రాష్ట్ర ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లి ఏ రాష్ట్రాలు సమన్వయంతో అడవి భూములను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని సారాంశం పేర్కొన్నారు. ఇందులో ఐదుగురు మహిళా ఫారెస్ట్ రేంజ్ అధికారులతో కలిపి మొత్తం 20మంది ఫారెస్ట్ రేంజ్ అధికారులు స్థానిక అటవీశాఖ అధికారులతో ఛత్తీస్ గఢ్ బృందం పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్ గఢ్ ఫారెస్ట్ బృందం ట్రైన్ ఆర్గనైజర్ రేంజ్ ఆఫీసర్ సత్య భత్ భరాలే, ట్రైనీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు ఉపేందర్ కుమార్ దేవాంగ్, అశోక్ కుమార్ చాహు, కుమారి దీపికా పటేల్, అనిత యాదవ్, ముఖేష్ శాండిల్, కుమాలహరి, డిఆర్డిఓ భగేల్, సిఎఫ్ఎ జమున కాశేర్, మనుబోతులపాడు ఎఫ్ఎన్ ఓ పూనెం నాగరాజు బీట్ ఆఫీసర్లు బన్సీలాల్, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

### గోదాదేవి అమ్మవారికి సారె సమర్పించిన మహిళలు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని ప్రముఖ వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ధనుర్మాస ఉత్సవ పారాయణం( తిరుప్పావై) చేస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మంగళవారం గోదాదేవి అమ్మవారికి మండలంలోని ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు చేసి సారె (పసుపు, కుంకుమ, జాకెట్, పూలు, పళ్ళు) ను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ ఆకల వెంకటరమణ మాట్లాడుతూ ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు జనవరి 14 మకర సంక్రాంతి వరకు కొనసాగుతాయని, ఈనెల 10వ తేదీ ముక్కోటి ఏకాదశి ని పురస్కరించుకొని ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం, ఏర్పాటు చేస్తున్నామని, 14వ తేదీ గోదాదేవి రంగనాథుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని తెలిపారు. స్వామివారి కల్యాణంలో కన్యాదాతలుగా పాల్గొనదలచిన భక్తులు 8008184555, “9959108107, ఫోన్ నెంబర్లను సంప్రదించి వారి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.

సూర్య www.suryaa.com
బుధవారం 8, జనవరి 2025

# ఆర్ టిసి సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహనా





**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్) –** జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాల సందర్భంగా కొత్తగూడెం డిపోలో ఆర్‌టిసి సిబ్బందికి రోడ్డు భద్రతపై మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మనోహర్, 3తౌన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు. మొదటగా ఆర్టీసీలో సురక్షితమైన డ్రైవింగ్ అందిస్తున్న డ్రైవర్లను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ డ్రైవర్లు, ప్రతి వ్యక్తి రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సురక్షితంగా భద్రతమైన డ్రైవింగ్ కొరకై ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. ఏకాగ్రతతో ఉండాలని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని,మంచి ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని, డిఫెన్స్ డ్రైవింగ్ పాటించాలని పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, సూపర్వైజర్లు డ్రైవర్లు కండక్టర్లు మెయింటెనెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడిపితే చర్యలు తప్పవు

### కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్





**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడిపితే చర్యలు తప్పవని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్ హెచ్చరించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలతో కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులు మంగళవారం నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రదాన కూడళ్ల వద్ద నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలను ఆపి వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారుగా నంబర్ ప్లేట్లు లేని 40 వాహనాలను ఆపి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పోలీసులు చేపట్టే కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చైన్ స్నాచింగ్ , దొంగతనాలకు పాల్పడే నేరస్తులు ఎక్కువగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను వినియోగిస్తున్నారని, అట్టి నేరాలను అదుపు చేయడం కోసమే నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ డ్రైవ్ లో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## భావి తరాలకు ఆదర్శం ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్

### విశ్వామిత్ర చౌహాన్ తో కలిసి మొక్కను నాటిన టీపీసీసీ సభ్యులు సీతారాములు, సీఐ వెంకటేశ్వర్లు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** గత 2 సంవత్సరాలుగా మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేస్తున్న చిన్నారి మూడు విశ్వామిత్ర చౌహన్ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సీఐ రాయల వెంకటేశ్వర్లు లతో కలిసి లక్ష్మిదేవిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ చిన్న వయసులోనే మొక్కలు నాటడం అభినందనీయమని ప్రస్తుతం మారుతున్న కాలంలో చెట్లను పెంచే ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పరిశ్రమలు బాగా పెరుగుతున్నందున అందులో నుండి వచ్చే పొగ వలన కాలుష్యం జరగకుండా ఓజోన్ పొర దెబ్బతినకుండా ప్రతి ఒక్కరూ చిన్నారి విశ్వామిత్ర చౌహన్ ను ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి రక్షణ అని అన్నారు. భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్థి ఆరోగ్యవంతమైన సమాజమని అవి చెట్ల పెంపకం వలనే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ టౌన్ అధ్యక్షులు జయప్రకాశ్, బొబ్బల వెంకట్ యాదవ్, బొల్లం ఉదయ్ కుమార్ యాదవ్, వీరబాబు, సాగర్, బొబ్బల గణేష్, నాగేశ్వరావు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు





### అధికారులకు ఆదేశించిన ఐటిడిఏ పిఓబి,రాహుల్

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** అధికారులు విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ హెచ్చరించారు. మంగళవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో వివిధ విభాగాలలో పనిచేయుచున్న అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించి తమ విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని అన్ని విభాగాలను స్వయాన తనిఖీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశించారు. గిరిజనుల కుటుంబాలను ఆర్థిక అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్లడానికి, ముఖ్యంగా విద్యా, వైద్యం గిరిజన గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడానికి, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలను నెలకొల్పడం జరిగిందనిఅయన తెలిపారు. భద్రాచలం ఐటిడిఏ కార్యాలయానికి వివిధ పనులపై గిరిజనులు ప్రతిరోజూ వస్తున్నందున కార్యాలయం అధికారులు సిబ్బంది వారికి కావలసిన పనులు సకాలంలో పూర్తి చేసి వారికి సహాయ సహకారాలు అందించాలని, కార్యాలయం కు వచ్చిన గిరిజనుల పనుల విషయంలోఏ మాత్రం అశ్రద్ధ చేయవద్దని వివిధ పనులపై ఐటిడిఏ కార్యాలయమునకు వచ్చిన గిరిజనుల సమయం వృధా చేయకుండా వారి పనుల పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సహకరించాలని కోరారు. ప్రతిరోజు వారి విభాగంలోని గదులు శుభ్రంగా ఉంచుకోవాలని, పనికిరాని సామానులు ఏమైనా ఉంటే పూర్తిస్థాయిలో తొలగించాలని, ప్రతి కార్యాలయం గదులు చూపరులకు కనువిందు చేసేలా అందంగా తీర్చిదిద్దాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఐటీడీఏలోని ప్రతి విభాగమును పరిశీలించి గిరిజన సంక్షేమానికి గిరిజనుల కొరకు సిబ్బంది చేస్తున్న పనులను సంబంధిత అధికారులను సిబ్బందిని అడిగి తెలుసుకుని, కార్యాలయంకు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన గిరిజనులకు కావాల్సిన పనులు చేసి పెట్టాలని ఆయన ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు మెటీరియల్ సరఫరా కొరకు ఆహ్వానం

### భద్రాచలం ఐటీడీఏ పీవో



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోఉన్న గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు వసతగృహాలలోని పదవ తరగతి విద్యార్థులకు కావలసినటువంటి స్టేషనరీ పేపర్, ఎగ్జామ్ ప్యాడ్, మ్యాప్ పాయింటింగ్ బుక్, మెటల్ స్కేల్, అప్సర పెన్సిల్, బ్లూ, బ్లాక్ పెన్నులు, లాంగ్ నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్, టైం వెల్ చేతి గడియారాలు సరఫరా కొరకు షిల్డ్ షార్ట్ టెండర్ ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టెండర్ లో పాన్ కార్డు, టిన్ కార్డ్ నంబర్లు, బ్యాంక్ ఖాతా, అన్ని అర్హతలు కలిగి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన వారు టెండర్ లో పాల్గొనవచ్చునని ఆయనతెలిపారు. కావున ఆసక్తిగల టెండర్ దారులు భద్రాచలం ఉపసంచాలకులు (గి.సం) శాఖ ఐటీడీఏ కార్యాలయములో ఈనెల 8 వ తేదీ నుండి 10 వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు టెండర్ షెడ్యూలు ఫారం పొందవచ్చునని తెలిపారు. టెండర్ షెడ్యూల్ ధర రూ 2000/– ఉపసంచాలకులు (గి.సం) శాఖ ఐటిడిఏ భద్రాచలం పేరున ఎస్బిఐ భద్రాచలంలో చెల్లుబాటు అయ్యే విధంగా డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించి పొందవచ్చునని, ధరావతు సొమ్ము రూ 1లక్ష డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో టెండర్ షెడ్యూల్ తో పాటుగా టెండర్ బాక్స్ లో సమర్పించవలెనని, పూర్తిచేసిన టెండర్ ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు ఉపసంచాలకులు (గి.సం) శాఖ ఐటీడిఏ భద్రాచలం వారి కార్యాలయం టెండర్ బాక్స్ లో వేయాలని తెలిపారు. ఈనెల 10 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ భద్రాచలం వారు హాజరై టెండర్దారుల సమక్షంలో టెండర్ బాక్స్ తెరిచి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, టెండర్ దారులు తప్పనిసరిగా శాంపిల్స్ తీసుకొని రావాలని కోరారు.

## గుడిసె వాసులపై అటవీ అధికారుల నిర్బంధాన్ని ఖండించాలి

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా







**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)–** గుడిసె వాసులపై ఫారెస్ట్ అధికారుల నిర్బంధాలను ఖండించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గుడిసె వాసులు కొత్త బస్టాండ్ నుండి ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అటవీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆటవీక్షేత్రాధికారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. అనంతరం గుడిసేవాసుల ధర్నాను ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నాయకులు అబ్దుల్ నబీ, మండల పార్టీ కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమారులు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా సిఎస్పి బస్తి శివారులోని ప్రభుత్వ భూమి లో నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న దేవులపల్లి యాకయ్య నగర్ సున్నం రాజయ్య నగర్ లకు చెందిన వారిపై ఫారెస్ట్ అధికారులు నిర్బంధం విధిస్తూ ఇక్కడి ప్రజలకు త్రాగు నీరు ఇవ్వ వద్దని మిషన్ భగీరథ అధికారులకు ఆదేశాలు జారీచేశారని, గుడిసె వాసులకు త్రాగు నీరు ఇవ్వ కుండా కక్ష సాధింపు చర్యలకు ఉపక్రమించడం తో పేద ప్రజలు సీపీఎం పార్టీ ఆధ్వర్యం లో స్థానిక కొత్త బస్టాండు నుండి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసు వరకు ప్రదర్శన నిర్వహించ వలసి వచ్చిందన్నారు. ఎక్కడ మనుషులు నివసిస్తున్నారో అక్కడ వారి కనీస అవసరాలను తీర్చే బాధ్యత ప్రభుత్వానికి అధికారులకు ఉందన్నారు. ఈ విషయాన్ని మరిచిపోయి న అధికారులు ప్రభుత్వం మానవత్వాన్ని మంటగల్పుతూ సాటి మనుషులను జంతువులు లాగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేదాకా పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఫారెస్ట్ అధికారులు నిర్బంధం ఆపాలని, త్రాగు నీరు, మౌళిక వసతులు కల్పించే విధంగా ఇతర శాఖల అధికారులకు సహకరించాలని కోరారు. అధికారులు స్పందించకుంటే నిరవధిక దీక్ష చేపడతామని వారు తెలిపారు. స్పందించిన రేంజర్ మాట్లాడుతూ తన శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులతో మాట్లాడి జాయింట్ సర్వే చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల నాయకులు తాళ్లూరి కృష్ణ,మన్యం మోహన్ రావు, షేక్ ఖాదర్, పులిపాటి వీరభద్రం,పల్లి సుజాత, గడ్డం వెంకన్న, కమల, హసీనా,హుస్సేన్, విజయ, రాజేష్,రాజు,కౌసల్య,అమ్మి, పద్మ, సుగుణ జ్యోతి, ఎస్తేరు, రాణి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి





## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే సీజ్ చేస్తాం

### చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ పి శివరామకృష్ణ

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ పి శివరామకృష్ణ సూచించారు. మంగళవారం ఆయన చంద్రుగొండ ప్రధాన సెంటర్ లో ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు, రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పనులు అవసరాల కోసం బయటికి వెళ్లిన ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలిమెంట్ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని దీని ద్వారా వారి కుటుంబాలు అనాధలుగా మిగులుతున్నారన్నారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెంట్ వినియోగించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతే పట్టుబడినప్పుడు సంబంధించిన తల్లిదండ్రుల పైన కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా నెంబర్ ప్లేట్ లేకుండా కనిపించే వాహనాలు పట్టుబడినప్పుడు సీజ్ చేస్తామన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్, రాంగ్ రూట్లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఎట్టి పరిస్థితుల్లో కూడా చేయ్యొద్దన్నారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించుకోరాదన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్సు సి బుక్కు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా ఆటోల్లో అనుమానస్పదంగా తిరిగే వ్యక్తుల సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందించాలన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. మండలాలలో గంజాయి రవాణా, విక్రయదారులు, తాగే వారి పేర్లు తమకు చెప్పినట్లయితే చెప్పినవారి పేరు గోప్యంగా ఉంచుతామన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్స్ హైమద్ మియా, రాంబాబు, డబ్ల్యు పిసి దుర్గ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయం పై దాడి చేయడం పిరికి పందల చర్య

### బిజెపి నాయకులు సోమసుందర్, గోపికృష్ణ





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం పిరికి పందల చర్య అని పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ కన్వీనర్ నాల్ల సోమ సుందర్, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి బాలగాని గోపికృష్ణ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి శాంతి భద్రతలకు పెద్ద ఎత్తున విగూతం కలిగిందని, ఎక్కడ చూసినా రౌడీయిజం, గుండాయిజం పెచ్చు మిగిలిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ తప్పిదాల నుంచి బయటపడటానికి, ప్రజల దృష్టిని మళ్లించి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని సోమ సుందర్, గోపికృష్ణలు అన్నారు. ఇప్పుటి వరకు బిజెపి కార్యకర్తల ఓపికను మాత్రమే చూస్తున్నారని ఒకవేళ అది నశించి పోరాడితే కాంగ్రెస్ గుండాలు అడ్రస్ లేకుండా పోతారని, కాలం చెల్లిన కాంగ్రెస్ తగుమూల్యం చెల్లించుకోక తప్పదని వారు వ్యాఖ్యానించారు. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడిని ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, ప్రతి ఒక్కరు ఖండించాలని వారు పిలుపునిచ్చారు.

# మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జారే, మండల నాయకులు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డిని హైదరాబాదులోని ఆయన ఛాంబర్ లో మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు మండలంలోని నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కోసం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కావలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగిలేటి త్వరలోనే సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్, బత్తుల అంజి, రావు గంగాధరరావు, కోటగిరి సత్యంబాబు, చిన్న శెట్టి యుగంధర్, ఎర్ర గొర్ల రాధాకృష్ణ, (రాధయ్య ) పరసా వెంకట్, ఉన్నారు.

# ఎమ్మెల్యే జారే మంజూరు చేసిన చెక్కును పంపిణీ చేసిన యువ నాయకుడు జల్లిపల్లి కిషోర్



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ వైద్య నిమిత్తం యాగంటి సత్యనారాయణ అనే వ్యక్తికి సీఎం సహాయ నిధి నుండి రూ 20వేలు చెక్కును మంజూరు చేయగా ఎమ్మెల్యే జారే అందుబాటులో లేకపోవడం చేత సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు జల్లిపల్లి కిషోర్ మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం నిత్యం శ్రమిస్తున్నారన్నారు. ఈ దిశలోనే స్థానిక శాసనసభ్యులు దారి ఆదినారాయణ నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు జల్లిపల్లి కిషోర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్

### విశ్వామిత్ర చౌహాన్ తో కలిసి మొక్కను నాటిన టీపీసీసీ సభ్యులు సీతారాములు, సీఐ రాయల వెంకటేశ్వర్లు



**లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ ) –** గత 2 సంవత్సరాలుగా మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేస్తున్న చిన్నారి మూడు విశ్వామిత్ర చౌహాన్ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సీఐ రాయల వెంకటేశ్వర్లు లతో కలిసి లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ చిన్న వయసులోనే మొక్కలు నాటడం అభినందనీయమని ప్రస్తుతం మారుతున్న కాలంలో చెట్లను పెంచే ఆవశ్యకత ఎంతైనా ఉందని పరిశ్రమలు బాగా పెరుగుతున్నందున అందులో నుండి వచ్చే పొగ వలన కాలుష్యం జరగకుండా ఓజోన్ పొర దెబ్బతినకుండా ప్రతి ఒక్కరూ చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ను ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి రక్షణ అని అన్నారు. భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్థి ఆరోగ్యవంతమైన సమాజమని అవి చెట్ల పెంపకం వలనే జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ టౌన్ అధ్యక్షులు జయప్రకాశ్, బొబ్బల వెంకట్ యాదవ్, బొల్లం ఉదయ్ కుమార్ యాదవ్, వీరబాబు, సాగర్, బొబ్బల గణేష్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం టౌన్ ఫుడ్ కోర్ట్ కమిటీ ఏర్పాటు







**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )–** మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డులోని కమిటీ హాల్లో స్ట్రీట్ వెండర్ (కొత్తగూడెం ఫుడ్ కోర్ట్ స్టాల్) సభ్యుల సమావేశానికి మెప్మా పీడీ రాజేష్ , స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కోర్ట్ స్టాల్ సభ్యులకు 20 స్టాల్స్ లలో 20 రకాల ఫుడ్ ఐటమ్స్ పెట్టాలని ఒకరు పెట్టిన ఫుడ్ ఐటెం పెట్టకూడదని సభ్యులకు సూచించారు.తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పం తో ఇందిరా మహిళా శక్తి పథకం తో పలు పథకాలను ప్రవేశపెట్టారని బండారి తెలిపారు. మహిళలకు మహిళలను వ్యాపార, పారిశ్రామిక వేత్తలు గా తీర్చి దిద్దే లక్ష్యంతో ఇందిరా మహిళ శక్తి పథకం రూపకల్పన చేశారని పిడి రాజేష్ తెలిపారు.మహిళల కోసం స్త్రీనిధి ఏర్పాటు బ్యాంకులతో అనుసంధానం సహ వివిధ మార్గాల ద్వారా ఆర్థిక సాయం అందజేయ నున్నారని తెలిపారు. కొత్తగూడెం టౌన్ ఫుడ్ కోర్ట్ సభ్యుల సమావేశంలో ఫుడ్ కోర్ట్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలు గడ్డపార వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి, కార్యదర్శి కొండపాక వనజ ,సహాయ కార్యదర్శి చెన్నమల్లు స్వర్ణ, కోశాధికారి తునికపాటి రాధిక లను , ఫుడ్ కమిటీ గౌరవ సలహాదారులను మునిగ సుజాత, బి రజిత ,ఎం జానకి లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రాజేష్ స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి, ఏడిఎంసి చంద్రశేఖర్ టీఎంసీ వెంకటేశ్వర్లు సి ఓ లు మౌలాలి శాంత కుమార్ సరిత మరియు సమైక్య అధ్యక్షురాలు మునిగ సుజాత,ఆర్పి రాజ్యలక్ష్మి మరియు ఫుడ్ కోర్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్స్‌కు ఫిక్స్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ పిలుపు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని, పని భారాన్ని తగ్గించాలని ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర నిర్వహించి హైదరాబాద్ కమిషనరేట్ ఆఫీస్ వద్ద ధర్నా చేసి ఆరోగ్య శాఖ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశామని, మంత్రి సీతక్కతో కూడా చర్చలు కూడా జరిపినప్పటికి ఫలితం లేని కారణంగా జనవరి 10న రాష్ట్రవ్యాపితంగా ఎంఎల్ఏ లకు వినతి పత్రాలు అందజేయాలి అని రాష్ట్ర కమిటీ పులుపు నిచ్చిందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తాళ్లూరి కృష్ణలు తెలిపారు. ఈనెల 10 కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ ఇల్లందు ఏరియా ఆసుపత్రి, రొంపేడు, కొమరారం, గుండాల,ఆళ్లపల్లి, సులానగర్,పీ హెచ్ సీ లలో పీ హెచ్ సీ మీటింగులు నిర్వహించామన్నారు. కోవిడ్ మహమ్మారిని లెక్క చేయకుండా నిత్యం ప్రజలో ఉంటూ ప్రజారోగ్యాలను కాపాడే ఆశా వర్కర్ల కు ఫిక్స్ వేతనం ఇవ్వకుండా టార్గెట్లు విధించడం,అధిక పని భారాన్ని మోపడం సరికాదని వారు అన్నారు. ఈ కార్యక్రమాలలో వజ్జ సుశీల, చీమల రమణ, గందసిరి ఉమాదేవి,సడియం సుగుణ,హైమ, మల్లేశ్వరి, లక్ష్మీ, సరిత, సునీత, ఆదిలక్ష్మి, చుంచు విజయ, చంద్రకళ, యశోద, వెంకటలక్ష్మి, పూర్ణ, సుజాత, విజయలలిత, కళ, తదితరులు పాల్గొన్నారు.

# పిబ్రవరిలో టీయుడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా మహాసభలు

**-వైరాలో జరపాలని జిల్లా కమిటీ నిర్ణయం**

**-హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ**



**వైరా/ఖమ్మం (సూర్య బ్యూరో):** ఫిబ్రవరిలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా మహాసభలు వైరాలో నిర్వహించాలని యూనియన్ జిల్లా కమిటీ నిర్ణయించింది. మంగళవారం వైరాలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి రాజారావు అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలు పరిష్కరించేందుకు పరిస్థితులు సానుకూలంగా ఉన్నాయని చెప్పారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు,అక్రిడిటేషన్ కార్డుల సమస్యల పరిష్కారం కోసం మీడియా అకాడమీ చైర్మన్ తో కలిసి ముఖ్యమంత్రి, ఇతర మంత్రులతో యూనియన్ ప్రతినిధులు మాట్లాడినట్లు తెలిపారు. హెల్త్ కార్డుల విషయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహను కలిసి మాట్లాడామన్నారు. ఉద్యోగులకు ఇచ్చినట్లుగానే కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చినట్లు తెలిపారు . ఇక అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి మీడియా అకాడమీ చైర్మన్ నేతృత్వంలో ప్రభుత్వానికి కొత్త ప్రతిపాదనలు సమర్పించినట్లు పేర్కొన్నారు . గత ప్రభుత్వంతో పోలిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తుందని, సమస్యలు చెబితే వింటుందని, సమస్యల పరిష్కారానికి ఖచ్చితంగా కృషి చేస్తామని హామీ ఇస్తున్నారని రాంనారాయణ తెలిపారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ తో సహా కొంత మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేశారని, వారందరికీ ఐజేయు రాష్ట్ర కమిటీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వల్ల కొన్ని హౌస్ బిల్డింగ్ సొసైటీలకు కేటాయించిన స్థలాలు కూడా పంపిణీ కాకుండా ఆగాయన్నారు. అయితే, ఇతర జిల్లాల్లో ఏ విధంగా ఇళ్లస్థలాలు కేటాయిస్తున్నారో ఖమ్మం జిల్లాలో కూడా అదే విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఖమ్మం జిల్లా ఐజెయు మహాసభలు వైరాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు వైరా జర్నలిస్టులు ముందుకు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మహాసభల నిర్వహణకు ఏ విధంగా కార్యాచరణ తయారు చేసుకోవాలి, ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశాలను ఆయన వైరా జర్నలిస్టులకు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు తీసుకొని తొలిసారిగా వైరా వచ్చిన రాం నారాయణను వైరా డివిజన్ జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. అదే విధంగా జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లును సత్కరించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లుతో పాటు ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాసరావు, ఎం . బాబురావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీ సభ్యులు ఎక్కిరాల శ్రీనివాసరావు, ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఏలూరు వేణు గోపాల్, జనార్ధనా చారి, కళ్యాణ్, వైరా జర్నలిస్టులు సూతకాని శ్రీకాంత్, గద్వాల రవీందర్ సయ్యద్ అతావుల్లా, హరి బాబు, లక్ష్మణా చారి, సామినేని శ్రీనివాస రావు, మురళి, ప్రశాంత్, ఎం శ్రీనివాసరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేదరి వీర ప్రతాప్ కుమార్తె జన్మదిన వేడుక



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి7) కారేపల్లి గ్రామంలోని మేదరి వీర ప్రతాప్ వివాహంలో కూతురి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎసి సెల్ జిల్లా నాయకులు,వైరా ఎమ్మెల్యే మాళొత్ రాందాస్ నాయక్ ప్రధాన అనుచరుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ )కుమార్తె “క్యూటీ”జన్మదిన వేడుకను సింగరేణి కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకుని, క్యూటీ,,నీ ఆశీర్వాదించారు. ఉన్నత చదువులూ చదువుకొని భవిష్యత్తులో ఉన్నతంగ ఎదగాలని ఆకాంక్షించారు.ఆశీర్వదించిన వారిలో సురేందర్ మనియార్,ఇమ్మడి తిరుపతిరావు,పగడాల మంజుల,ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు తాజుద్దీన్,మండల మాజీ కో ఆప్షన్ మాజీ సభ్యులు హనీఫ్, మైనారిటీ సెల్ జిల్లా నాయకులు షేరు,యకూబ్ అలీ, షాది ఖానా చైర్మన్ షఫీ, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ సర్వీసెస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు,స్నాక్స్ పంపిణీ



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామ సమీపంలో వున్న గ్రేస్ సర్వీసెస్ సొసైటి వారి ఆధ్వర్యంలో వివిధ పాఠశాల విద్యారులకు దుప్పట్లు,స్నాక్స్ పంపిణీ చేశారు.మంగళవారం ఏర్పాటు చేసిన ఈ పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సురాజ్ చేతుల మీదగా విద్యార్థులకు దుప్పట్లు అందించారు. కొణిజర్ల, పెద్ద మునగాల,పెద్దగోపాతి,తనికెళ్ళ పాఠశాల తో పాటు పలు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్నాక్స్, దుప్పట్లు,పదోవ తరగతి విద్యార్థి విద్యార్థినులకు పరీక్ష అట్టాలు అందించారు.ఈ సందర్భంగా ఎస్సై సూరజ్ మాట్లాడుతూ. .క్రమశిక్షణతో పాటు ఇష్టపడి చదివిన విదా ్యర్థులు అన్ని విధాలుగా ముందుకు పోతారని అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు చదువుకోవాలని అన్నారు.సేవకర్యక్రమాలు నిర్వహి ంచడం చాలా సంతోషంగా వుందని గ్రేస్ సర్వీసెస్ సొసైటీ వారిని ఈ సందర్భంగా ఎస్సై అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు జి శ్రీనివాసరావు గ్రేస్ కళాశాలల ప్రిన్సిపాల్ శ్రీవేణు ,ఉమేష్, నరసింహారావు ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి, ఫిజికల్ డైరెక్టర్ రంజాన్ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాటూరుపేట పి.హెచ్.సి సందర్శించిన జిల్లా వైద్యాధికారి డా. కళావతి భాయి





**మధిర, సూర్య మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డా. కళావతి భాయి మంగళవారం సందర్శించారు. రాష్ట్రంలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై కులం కషంగా చర్చించారు. గ్రామాలలో గర్భిణీ స్త్రీ మొదలుకొని ఆమె బంధుమిత్రుల తో సహజ కానుపు ల పట్ల కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఒక గర్భిణీ స్త్రీ కు ప్రతి నెల వైద్యాధికారితో రెండు చెకప్ లు జి జి హెచ్ ఖమ్మం హాస్పిటల్లో పరీక్షించబడే విధముగా చూడాలన్నారు.గర్భిణీ స్త్రీల రక్త శాతాన్ని బట్టి ఐరన్ మాత్రలు, విటమిన్ సి ,కాల్షియం మాత్రలు మరియు ఐరన్ సుక్రోచ్ సూదులు ఇచ్చే విధంగా స్త్రీలను మొబలైజ్ చేయాలన్నారు. సాధ్యమైన ంతవరకు సాధారణ కానుపు అయ్యే లా చూడాలని సూచించారు. అంతిమముగా ప్రజల ఆరోగ్యం మెరుగుపరిచే విధంగా కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందే విధంగా ఆరోగ్యవంతమైన జిల్లాగా ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి మాటూరిపేట వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వరిపంట సాగుపై రైతులకు అవగాహన..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి 7) మండలంలో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి.. నేరుగా విత్తనాలను చల్లే పద్ధతిలో వరి సాగు చేసే విధానంపై ఫెర్టిలైజర్స్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో మంగళవారం మండలంలోని రైతులకు అవగాహన కల్పించారు.ఆసంస్థ కోఆర్డినేటర్లు ధరావత్ హుస్సేన్, గూడూరు వెంకటేశ్వర్లు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి రైతులను కలిసి వివరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈపద్ధతి వల్ల రైతులకు నాటు ఖర్చులతో పాటు నీళ్లు ఆదా అవుతాయని,దిగుబడి త్వరగా వచ్చి పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై పోలీసుల అవగాహన..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి7) మద్యం సేవించి వాహనాలు నడప వద్దని కారేపల్లి ఎస్సై ఎన్.రాజా రాం కోరారు. మంగళవారం కారే పల్లిలో రోడ్డు ప్రమాదలపై వాహనాదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అతివేగంగా వాహనాలు నడిపి ఎదుటి వారితో పాటు తమ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దానారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రధమ చిక్సిత్స చేయాలని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించా లన్నారు.సీపీఆర్ చేసే విధానంను వివరించారు. హెల్మెంట్ ధరించి వాహనాలు నడపటం,ట్రాఫిక్ నిబంధనలు పాటించటం చేస్తే రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చాను.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించండి సురక్షితంగా ప్రయాణించండి

**-ఎస్సై కూచిపూడి జగదీష్**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

రోడ్డు భద్రతా వారోత్స వాల సందర్భంగా తిరుమలయ పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పంపిణీ చేయడం జరిగింది , ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ హెల్మె ట్ లేకుండా వాహ నాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలలో వాహనదారులు అధిక సంఖ్యలో మృతి చెందుతున్నారన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలను నడపడం నేరమని దీనిని అతిక్రమిస్తే జరిమానా తప్పదని హెచ్చరిం చారు. రహదారి నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్ పాటించకుంటే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు.జరిమాన తప్పించుకోవ డానికో, పోలీసుల కోసమో కాదు, మీ కోసం, మీ భద్రత కోసం హెల్మెట్ ధరించండి. పోలీసు వారితో సహకరించండి ఎస్సై వాహనదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కూచిపూడి జగదీష్ తో పాటు తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రూట్స్ బ్రెడ్స్ పంపిణీ



**వైరాసూర్యమేజర్ న్యూస్:**

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భ ంగా లయన్స్ కంటి హాస్పిటల్ నందు ఆపరేషన్ చేయిం చుకున్న 25 మంది పేషెంట్స్ కు ఫ్రూట్స్ మరియు బ్రెడ్స్ పంపిణీ చేయడం జరిగింది అనంతరం జన్మదిన కేకును పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ కాపా మురళి కృష్ణ గారు తో కలిసి కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు డీజేయస్. లగడపాటి ప్రభాకరరావు జడ్సీ.ఉంద్రు వరలక్ష్మీ గంగవరపు కిషన్ ట్రెజరర్ వుయ్యూరు రావుయ్యూర కే.గోపి చిన్నా నాగేశ్వరావు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండియా టూరిజం మ్యాప్‌లో ఎర్రుపాలెం మండలానికి ప్రత్యేక స్థానం కల్పించే దిశగా పటిష్ట చర్యలు

**-ఇండియా టూరిజం మ్యాపులో ఎర్రుపాలెం మండలానికి ప్రత్యేక స్థానం కల్పించేలా మండలాన్ని పర్యాటకంగా అభివృద్ధికి పటిష్ట ప్రణాళికలు ..... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**-అడవులు, గుట్టలను వినియోగిస్తూ ఎకో టూరిజం అభివృద్ధి**

**-మండలంలోని అడవి, చెరువులే మన ఆస్తి వాటిని రక్షించాలి**

**-ఎర్రుపాలెం మండలంలో పర్యటించి జమలాపురం అటవీ పార్క్ కు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి**

**ఖమ్మం, బ్యూరో /ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ జనవరి 7:**










ఇండియా టూరిజం మ్యాపులో ఎర్రుపాలెం మండలానికి ప్రత్యేక స్థానం కల్పించేలా పర్యాటకంగా మండలాన్ని అభివృద్ధికి పటిష్ట ప్రణాళికలు తయారు చేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి 5 కోట్ల 83 లక్షలతో చేపట్టిన జమలాపురం అటవీ పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, చాలా సంవత్సరాల నుంచి జమలాపురం దేవాలయ పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రజలు ఆకాంక్షించారని, దీనిని దృష్టిలో ఉంచుకొని గతంలో జమలాపురం చెరువు ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసుకున్నామని, చెరువు కట్ట మీద రోడ్డు వెడల్పు చేసుకుని, గుట్ట మధ్య నుంచి రేమిడిచెర్ల వరకు రోడ్డు వేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే జమలాపురం చెరువు, పక్కన కాటేజ్ కోసం పర్యాటక శాఖచే ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. అటవీ శాఖ పరిధిలో ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. అడవులను ధ్వంసం చేయకుండా, దానిని ఆస్వాదిస్తూ బతికేందుకు అవసరమైన కాటేజి అభివృద్ధి చేస్తే టూరిజం పెరుగు తుందని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఆదాయం మెరుగు అవుతుందని అన్నారు. టూరిజం అభివృద్ధి కావడం వల్ల ఇక్కడ వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. 6 నెలల్లో అటవీ పార్క్ పనులు పూర్తి చేసి అందుబా టులోకి తేవాలని అన్నారు. బుచ్చిరెడ్డి పాలెం గ్రామా నికి వెళ్లే రోడ్డు మార్గంలో ఇద్రీనమ్మ చెరువు దగ్గర కూడా పర్యాటక ప్రాంతంగా అభి వృద్ధి చేస్తూ, నాగా ర్జునసాగర్ నుంచి లింక్ చేసి అక్కడ ఎప్పుడూ నీళ్ళు ఉండే విధంగా, కాటేజ్, పార్క్, భద్రత ఏర్పాట్లు చేయను న్నట్లు తెలిపారు. అంతర్జాలం ద్వారా ప్రచారం చేస్తే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఆహ్లాదకరంగా ఇక్కడ గడుపుతారని అన్నారు. గతంలో త్రాగు నీటి సరఫరా పనులు చేసే సమయం లోనే ఐదు ఎకరాలు అధికంగా స్థలం సేకరించా మని, ప్రస్తుతం ఆ స్థలం పార్క్ పర్యాటక ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు. లక్ష్మీపురం నుంచి వచ్చే ప్రజలకు అక్కడ రింగ్ రోడ్డు మాదిరి ఉండేలా చేస్తున్నామని అన్నారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కూడా ఆస్కారం ఉంటుందని అన్నారు. జిల్లాలో మారుమూల మండలం ఎర్రుపాలెం అని, ఇక్కడ అధికంగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు అడవి ఉంది కాబట్టి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఉద్యోగాలు, సంపద వస్తాయని అన్నారు. మన మండలానికి వచ్చే పర్యాటకులు అతిథులతో సమానమని, వారిని గౌరవంగా చూసుకుంటే మన ప్రాంతం







అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని, ఇక్కడికి వస్తే బాగా చూసుకుంటారు అనే పేరు రావాలని అన్నారు. మండలంలోని అడవి, చెరువులే మన ఆస్తి అని వీటిని మనం సంరక్షించుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, డిజైన్ నుంచి తుది అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన వరకు ప్రజలకు ఉపయోగపడే విధంగా, జమలా పురం ఆలయానికి వచ్చే భక్తులు ఆహ్లాదంగా గడిపేలా ఉపముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. పార్క్ శంకుస్థాపన కార్యక్రమానికి చాలా రోజుల నుంచి అధికారులు పడిన శ్రమ ఫలితమని అన్నారు. ఖమ్మం నగరంలో వారానికి దాదాపు 5 వేల మంది ప్రజలు వెలుగు మట్ల అర్బన్ పార్క్ కు వచ్చి సరదాగా గడుపుతున్నారని అన్నారు. ప్రకృతిని కాపాడటం మన సంస్కృతిలో భాగమని, ప్రకృతితో కలిసి, మెలిసి అభివృద్ధి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్ మాట్లాడుతూ, అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు అర్బన్ పార్క్ కార్యాచరణ తయారు చేయడం జరిగిందని అన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ పార్క్ ఉండే విధంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎప్డివో మంజుల, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల10న ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నాను జయప్రదం చేయండి

**-ఆశా కార్యకర్తల 18 వేల రూపాయల వేతనాన్ని అమలు చేయాలి.. నాగేశ్వరరావు, కే నరేంద్ర**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి7) మండలంలోని ఆశా కార్యకర్తలకు18,000 పిక్స్ వేతనం ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జనవరి 10న ఎమ్మెల్యేల ఇండ్ల ముందు జరిగే ధర్నా ను ఆశా వర్కర్స్ ఐక్యంగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సింగరేణిలో యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారికి వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్ వేతనం ప్రకటించాలని లేనియెడల దశల వారి ఆందోళన చేపడుతారని వారు తెలిపారు. ఈ జనరల్ బాడీ కు వాంకుడోత్ కమల అధ్యక్షత వహించగా ఆశా వర్కర్ సీనియర్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధా,మండల కార్యదర్శి కళ్యాణి,కుమారి, సరస్వతి,పద్మ,సుజాత, అచ్చమ్మ,ఈసాల ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు

## భాగ్యనగర్ తండా వాసికి ఉస్మానియా డాక్టరేట్ ప్రదానం....

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జనవరి7)మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ శివారు సామ్యతండా గ్రామవాసి గుగులోత్ ధర్మ- దస్లీ దంపతుల కుమారుడు గుగులోత్ రవి కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది,సిబిఐటి ప్రొఫెసర్ స్వామిదాస్పర్యవేక్షణలో రిలయబుల్ డేటా అగ్రిగెషన్ స్కీమ్స్ ఫర్ఐ.ఓ. టీ.నెట్ అనే అంశం పై రవి సమర్పించిన పరిశోదన పై ఉస్మానియా డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా గ్రామస్తులు బందు మిత్రులు రవి ను అభినందించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సొసైటీ డైరెక్టర్ బానోత్ హిరలాల్ మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, మాజీ ఎంపీటీసీ లూ బానోత్ రాంచందర్,ఆలోత్ ఈశ్వరినందరాజ్,మాజీ సర్పంచ్ లూ గుగులోత్ మంగ్లీ భగవాన్ దాస్,ఇస్లావత్ సుజాత,బన్సీలాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుగులోత్ భీముడు, భిక్కులాల్,లావుడ్యాఈర్యానాయక్, బానోత్ రాందాస్,వాంకుడోత్ బాబా, భూక్యా సక్రియ,విలేకర్ దరావత్ కళ్యాణ్,వాంకుడోత్ గాంధీ భాగ్యనగర్ తండా ఉద్యోగస్తులు,వారి చిన్ననాటి మిత్రులు,గ్రామస్థులు శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తు లో మరింత ఉన్నత కీర్తి ప్రతిష్టలు పొందాలని ఆకాంక్షించారు.

## ప్రత్యేక నిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహించాలి

**- కొణిజర్ల PHC 30 పడకల ఆస్పటల్ గా అభివృద్ధి చేయాలి..యర్రబాబు డిమాండ్...**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**



జిల్లా కేంద్రానికి కేవలం 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరిజన గ్రామమైన రామ నరసయ్య నగర్ లో ఇంటికో రోగస్థుడు ఉన్నారని ఎక్కువ శాతం అనారోగ్యంతో బాద పడుతు ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామానికి ప్రత్యేక వైధ్యులతో పరీక్షలు నిర్వహించాలని మాజీ ఎంపిపి,జడ్పీటీసీ సభ్యులు సిపిఐ పార్టీ నాయకులు ఎర్ర.బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కిడ్నీ,కీళ్ళ నొప్పుల జబ్బులతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి కిడ్నీ ఆర్థోపెడిక్ ప్రత్యేక వైద్యులతో పరీక్షలు నిర్వహించి వారిని ఆదుకోవాలని కోరారు. మంగళవారం సీపీఐ పార్టీ గ్రామ నాయకుల ఇచ్చిన సమాచారం తో గ్రామంలోని పలువురు రోగస్థులను చరవాణి ద్వారా మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకునారు. ఈ సందర్భంగా యర్రా బాబు మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా ఇంటికో రోగస్తులు ఉండటం ఆశ్చర్యానికి ఆందోళన గురిచేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఎక్కువ మంది గిరిజనులు వెనకబడిన వర్గాల వారు ఎక్కువ గా ఉండడంతో ఖర్చుతో కూడిన వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రత్యేకంగా క్యాంప్ ఏర్పాటు చేసి సీనియర్ వైద్యుల ద్వారా అన్ని రకాలుగా శికిత్సలు చేసి వారిని ఆదుకోవాలని ఆయన కోరారు. కొనిజర్ల పీ ఎచ్ సి నీ 30 బెడ్స్ అప్గ్రేడ్ చేయాలి ... మండలం కేంద్రంలో ప్రస్తుత ఉన్న ఆరు పడకల ఆసుపత్రిను 30 పడకల హాస్పిటల్ గా అభివృద్ధి చేసి 24 గంటలు వైద్యులను, ల్యాబ్లు లను అందుబాటులో ఉంచాలని వారు కోరారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా మహిళల గైనిక్ డాక్టర్ ను నియమించి ఎక్స్రే ల్యాబ్ ను కూడా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వానికి సూచించారు.

# తెలంగాణకే తలమానికంగా ఖమ్మం "ఖిల్లా"







-ఖిల్లా పై శరవేగంగా రోప్ వే నిర్మాణం
-పర్యాటక కేంద్రంగా ఖిల్లా గుమ్మం
-సందర్శకులను కట్టిపడేసేలా రోప్ వే
-పర్యాటకులకు కనువిందు చేసేలా సకల హంగులతో కూడిన వసతులు
-పర్యాటకం గుమ్మంగా "ఖమ్మం" కావాలి
-ఖిల్లా పైనే రెస్టారెంట్, మినీ థియేటర్, షాపింగ్ కాంప్లెక్స్, వ్యూ పాయింట్
-స్థలాలు టూరిజం శాఖకు అప్పగించండి
-నెలకొండపల్లి బౌద్ధ స్థూపం భక్త రామదాసు ధ్యాన మందిరం ఏర్పాట్లు
-కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన మంత్రి తుమ్మల
-పర్యాటక అభివృద్ధి సమీక్షలో మంత్రి "తుమ్మల"

ఖమ్మం (సూర్య బ్యూరో):
ఖమ్మం "ఖిల్లా"తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా నిలిపేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాదులోనే టూరిజం కేంద్ర కార్యాలయం హిమాయత్ నగర్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక అభివృద్ధిపై, నెలకొండపల్లి బౌద్ధ స్థూపం, భక్త రామదాసు ధ్యాన మందిరం మరియు ఖమ్మం నగరంలో నిర్మించతలపెట్టిన రోప్ వే పనుల పురోగతిపై తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్, ఎండీ ప్రకాశ్ రెడ్డి తో మంత్రి తుమ్మల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా పై సందర్శకులకు ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పుతూ రోప్ వే సమకూరుస్తున్నట్లు వెల్లడించారు. ఖిల్లాపై రోప్ వే నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోప్ వే బ్రిడ్జి లోయర్ పాయింట్ లకారం పార్క్ వద్ద ఏర్పాటు చేస్తే సాధ్య సాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులను సూచించారు. లేని పక్షంలో ఓల్డ్ మున్సిపల్ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం అలసత్వం లేకుండా త్వరితగతిన చేపట్టాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సందర్శకుల వాహనాలకు ప్రత్యేక స్థలం పార్కింగ్ కేటాయించి అందులో పార్కింగ్ చేసిన పిదప ప్రత్యేకంగా సమకూర్చిన బ్యాటరీ వాహనాల్లో రోప్ వే లోయర్ పాయింట్ కు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పార్కింగ్ కోసం సువిశాల మైదానం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**నాణ్యతకు పెద్దపీట....**

టూరిజం హబ్ గా ఖమ్మం ఖిల్లా ను మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎక్కడ కూడా నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. శరవేగంగా నిర్మాణ పనులు సాగేందుకు, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

**భారీ సంఖ్యలో పర్యాటకులు....**

ఖమ్మం జిల్లాను పర్యాటక కేంద్రంగా వర్ధిల్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా లో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ఆధ్యాత్మిక శోభకు నిలయంగా ఉందన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు వద్ద పర్యాటక అభివృద్ధి చేపట్టాలని, అలాగే మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం ఖమ్మం జిల్లాకు మణిహారంగా నిలుస్తుందన్నారు. కాకతీయుల కాలంనాటి ఖమ్మం ఖిల్లా కు పూర్వ వైభవం తీసుకువచ్చేలా ఒక అద్భుత కట్టడానికి సాక్ష్యంగా నిలిచే ఖిల్లాను అన్ని హంగులతో ఖిల్లాను రూపురేఖలను మారుస్తున్నట్లు వెల్లడించారు. పర్యాటక గుమ్మం ఖమ్మం ఖిల్లా అనే రీతిలో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ప్రతినిత్యం ఐదు నుంచి పదివేల మంది సందర్శకులు ఖిల్లాకు వచ్చేలా అన్ని చర్యలు, ఏర్పాట్లు చేయాలన్నారు. సందర్శకులకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలక్కుండా హంగులతో కూడిన ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.

**హంగులతో రూపురేఖలు మారనున్న ఖిల్లా..**

ఖిల్లా పై అన్ని అంగులతో పర్యాటకులను కట్టిపడేసేలా ఏర్పాట్లు అద్భుతంగా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఖమ్మం ఖిల్లా పై రోప్ వే తో పాటు అమ్యూస్ మెంట్ పార్కులు, ఖిల్లా పై మీనీ థియేటర్, రెస్టారెంట్, షాపింగ్ మాల్స్, వాటర్ ఫౌంటెన్ ,వ్యూ పాయింట్ మరియు లైటింగ్ అద్భుతంగా తీర్చిదిద్దాలని అన్నారు. సాంప్రదాయం బద్ధమైన వంటకాలు చేసేలా చూడాలన్నారు. ఖిల్లా ఆధునికరణ పనులు పటిష్టంగా చేపట్టాలన్నారు.

**కలెక్టర్ కు ప్రత్యేక ఆదేశాలు....**

ఖమ్మం ఖిల్లా అభివృద్ధి పనుల పురోగతిపై సమావేశం నుండే మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. పలు పనులపై కీలక ఆదేశాలు జారీ చేశారు, ఎప్పటికప్పుడు పనులు పురోగతిపై సమీక్షించాలని మంత్రి ఆదేశించారు.

**సుందరికరణకు నిధులు కేటాయింపు....**

ఖిల్లా పై రోప్ వే నిర్మాణం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. పర్యాటక శాఖకు అవసరమైన భూమిని అప్పగించేలా రెవెన్యూ యంత్రాంగానికి మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. సుందరికరణ పనులకు అవసరమైన నిధులను మున్సిపల్ కార్పొరేషన్ నుండి మంజూరు చేయాలని సూచించారు. ఇందుకోసం నియోజకవర్గ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ సైతం ఇస్తానని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి.....

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ప్రాజెక్ట్ పనుల పురోగతి పై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం (సూర్య బ్యూరో):
సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనుల మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. సత్తుపల్లి ట్రంక్ పనులు, యాతాలకుంట టన్నెల్ పూర్తి, జూలూరుపాడు టన్నెల్ పనుల వివరాలు, పంప్ హౌస్ ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువల పరిస్థితి, పాలేరు నియోజకవర్గం లోని లింక్ కెనాల్ ఏర్పాటు పనులు, భూ సేకరణ, అటవీభూముల స్థితిగతులు, ఇతర శాఖల అనుమతుల గురించి అధికారులను వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సీతారామ ప్రాజెక్టు పనులకు సంబంధించిన భూసేకరణ పూర్తి చేయాలని, అధికారులు భూనిర్వాసితులతో సంప్రదింపులు జరపి, మిగులు భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. అటవీ భూమలకు సంబంధించి ఆ శాఖ నుండి అనుమతుల దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇచ్చే విధంగా పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఇర్రిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్లలింగ్ రైల్వే లైన్ కింద పోతున్న ఇండ్లను పరిశీలిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్



సింగరేణి సూర్యా మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి జనవరి7)డోర్నకల్ నుండి భద్రాద్రి కొత్తగూడెం డబ్బింలిగ్ లైను పోతున్నది,గ్రామంలోని రైల్వే లైన్ కింద పోతున్న ఇండ్లను స్థలాలను పరిశీలించి సర్వే చేస్తున్న ఆర్ఐ 1, గ్రామపంచాయతీలో పాత శివాలయం వద్ద ఉన్న ఇండ్ల బాధితులను అడిగి తెలుసుకొని, రైల్వే తీసుకుంటున్న ఇళ్లని స్థలాలని పరిశీలిస్తున్న ఇట్టి బాధితులు వివరాలు రాసుకుంటున్న వన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అధికారి తమ ఇంటి ఆవరణలో ఉన్న చెట్లు బావులు ఇంకా ఏమేమి పోతున్నాయో అవి సర్వే చేసి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న బిజెపి రైల్వే బోర్డు నెంబర్ తురక నారాయణ కాంగ్రెస్ నాయకులు తొగర శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి హాస్టల్‌లో నిద్రించిన ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ

**-విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎస్సీ డి.డి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహం బనిగండ్లపాడు లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ,మధిర సహాయ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు ప్రభుత్వ ఆదేశాల మేరకు వసతి గృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి మధ్య నిద్రించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించిన కార్పెట్, బెడ్ షీట్, వులెన్ రగ్గు, స్వెట్టర్, స్పోర్ట్స్ డ్రెస్, నాలుగు జతల దుస్తులు అందించారో లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అమలు విషయం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వసతి గృహములు అందుతున్న వసతి సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సకలసౌకర్యాలను కల్పిస్తుందని వాటిని ఉపయోగించుకొని పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి టి. దశరథ్ ట్యూటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత-ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**-సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి**





**కల్లూరు జనవరి07(సూర్య న్యూస్):**
రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. వాహనాలను క్రాస్ చేసే సమయంలో అప్రమత్తతో ఉండాలని ఆయన కోరారు. మూల మలుపుల వద్ద వేగనియంత్రణ అవసరమని, సూచిక బోర్డులను ప్రతి ఒక్కరు అనుసరించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం వలన అనేక ప్రమాదాలు సంభవిస్తే అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాటి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని డిపో మేనేజర్ సందర్భంగా కోరారు రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి షీల్డు బహుకరించారు. వ్యాసరచన పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతిని ఆర్టీసీ సత్తుపల్లి డిపో వారు అందించారు. అనంతరం ఎంఈఓ నివేదిత మాట్లాడు తూ విద్యార్థులు మరి ముఖ్యంగా రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. వేగ నియంత్రణతోనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఈ సం దర్భంగా ఆమె తెలిపారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదారం నుండి బయటపడవచ్చు అని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి , ఎంఈఓ నివేదిత, పాఠశాల ఉపాధ్యాయు లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి....

**-ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలి..**

**-వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దు, -మితిమీరిన వేగం ప్రమాదకరం**

**-మీపై ఆధారపడ్డ మీ కుటుంబాలను గుర్తుంచుకోవాలి**

**-వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర**





**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**
లివైరా రవాణా శాఖ, యూనిట్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంయూనిట్ కార్యాలయ ంం, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర మంగళవారం కార్యాలయంనకు వచ్చిన లెర్నర్స్ లైసెన్స్ , డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలు రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన దరఖాస్తు దారులకు , మాట్లాడుతూ.. ట్రాన్స్పోర్ట్ వాహనాల ఫిట్నెస్ కొరకు వచ్చిన డ్రైవర్స్ కు, రోడ్డు పైన వాహనాలు నడిపేటప్పుడు ముఖ్యంగా మూల మలుపులు, క్రాస్ రోడ్డులు వద్ద , ఇరుకు వంతెన మీద ఓవర్ టేక్ చేసేటప్పుడు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున.. ఆయా సంధర్భాల బట్టి వేగం తగ్గించుకొనుట,హార్న్ మోగించడం, అవసరమైతే ఒక్క క్షణం ఆగటం తప్పనిసరిగా అని ఉదాహరణల సహితంగా గతంలో పరిసర ప్రాంతాలలో జరిగిన ప్రమాదాలను గుర్తు చేశారు. ప్రమాదాలు జరిగిన ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్, సీటు బెల్ట్ రక్షిస్తుందని తప్పనిసరిగా ధరించాలని సూచిస్తూ ...హెల్మెట్ మీద..ముందు, వెనుక వైపున .. "నన్ను ధరించు - నిన్ను రక్షిస్తా" అనే నినాదాన్ని రేడియం స్టికర్స్ తో అంటించి.. ద్విచక్ర వాహన డ్రైవర్స్ హెల్మెట్ ధరించడం వలన తమ విలువైన ప్రాణాలను కాపాడు కోవచ్చని వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు.. కారులో ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని తెలియ జేశారు.. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ, మద్యం మత్తులో, నిద్ర మత్తులో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని వివరించారు.. అదేవిధంగా..18 సంవత్సరాల లోపు పిల్లలు (మైనర్లకు) వాహనాలు నడుపుట చట్టరీత్యా నేరం శిక్షార్హులు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ బడే సాయిబ్, ప్రసాద్, కృష్ణారావు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# జూదగాళ్లకు ముందస్తు హెచ్చరిక

**- సీ ఐ కిరణ్ కుమార్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సంక్రాంతి పండుగ సమీపించడంతో పోలీస్ శాఖ జూదగాళ్ళపై ఉక్కు పాదం మోపింది. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు సంవత్స రాలలో పేకాట,క ోడిపందాల నిర్వహణలో కేసులు ఉన్న నిందితులకు,కోడి కత్తులు తయారు చేసే వారికి, కోడిక త్తులు కట్టేవారికి పేకాట రాయుళ్లకు సుమారు 25 మందికి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.దీనిలో భాగంగా భవిష్యత్తులో మరల జూదంలో పాల్గొనకుండా జూదగాళ్ళను సత్తుపల్లి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచి పూచీకత్తు నిమిత్తం లక్ష రూపాయల మొత్తాన్ని జమ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపంద ాలు,పేకాట నిర్వహించకూడదని నిబంధన మీరి జూదం నిర్వహిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు. పేకాట,కోడి పందేలు నిర్వహిస్తున్న సమాచారాన్ని ప్రజలు వెంటనే పోలీసులకు డయల్ 100 కు,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్: 87126 59167 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. సమా చారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సంక్రాంతి పండుగ సాంప్రదాయపద్ధంగా సంతోషంగా జరుపుకోవాల ని మండల ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**-పాల్గొన్న మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పాలకుర్తి**





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్ర సాద్ ఆధ్వర్యం లో మంగ ళవారంస్థానిక సంజీవరెడ్డి భవన్ లో రాష్ట్రంలో అమలు చేయ బోతున్నరైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాల సందర్భంగా ప్రభుత్వానికి మద్ధతుని స్తూ,రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మేయర్ పునుకొల్లు నీరజ గారు, ఉప మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, 21వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**వైరా టౌన్ (సూర్య న్యూస్) :-**
మండల పరిధిలోని గరికపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ మంగళవారం సందర్శించారు. రికార్డులను తనిఖీ చేసి విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తొమ్మిది,పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. సిలబస్ ఎక్కడ వరకు పూర్తయింది,పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారు.ఏమైనా సమస్యలు ఉన్నాయా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అంటూ ఆరా తీశారు. పాఠశాల పరిసరాలు బాలబాలికల టాయిలెట్స్ పరిశుభ్రతను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం మెనూ గుడ్డు వారానికి ఎన్నిసార్లు వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల ప్రతిభ ప్రత్యక్షంగా చూసి ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణను అభినందించారు. కార్యక్రమంలో ఆమె వెంట ఆయా శాఖల అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 08 జనవరి 2025

## తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ రివ్యూ మీటింగ్

వైరాసూర్యమేజర్ న్యూస్:ః

ఖమ్మం జిల్లా వైరా మండల కేంద్రం లో గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్ మాట్లాడుతూఅన్ని మండల కమిటీల నిర్మాణం, పరిశీలన,పనితీరు,ప్రక్షాళన గురించి చర్చించడం జరిగింది. ముఖ్య అతిధులుగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్ మాట్లాడుతూ ఈ నెల 10 తేదిన రాష్ట్ర కమిటీ జిల్లా సమావేశానికి వస్తున్నారని ఇట్టి సమావేశానికి అందరు హాజరు కావాలని చెప్పడం జరిగింది. మరియు ఇప్పటి వరకు ఉన్న మండల కమిటీలను అసెంబ్లీ కమిటీలుగా మార్చడం జరిగింది. వారికి నియామక పత్రాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఖమ్మం జిల్లా ఇంచార్జి కోట లోకేష్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు నల్గొండ ఇంచార్జి వరకాల విజయకుమారి,జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజు,పోతుల సుదర్శన్,ఖమ్మం జిల్లా టి.జి.పి.ఏ సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి అనిల్ కుమార్ జిల్లా కమిటీ ట్రెజరర్ దర్శి కిరణ్. జిల్లా కార్యదర్శి కొల్లి



వర్మ. కమిటీ ఈసీ నెంబర్ తంగిరాల నరసింహారావు. , వైరా మండల అధ్యక్షులు ఆదూరి బాబు.వైరా మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ప్రసాద్. మదిర మండల అధ్యక్షులు కనకపుడి రాము. ముదిగొండ మండల అధ్యక్షులు కట్టాకూరు ఉమా రావు. ముదిగొండ గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ చప్పిడి వెంకట్రావు. వైరా గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు రాణి , నాగబాబు.రాంబాబు , దానవాయి గూడెం స్కూల్ పేరెంట్స్ కమిటీ సెక్రటరీ పుష్ప , ముదిగొండ స్కూల్ పేరెంట్స్ కమిటీ స్వరాజ్ లక్ష్మి.పంది శ్రీను .పాతకోటి బిక్షం , తదితరులు పాల్గొన్నారు.

## వేమన పద్యాలు విలువలు పెంపొందిస్తాయి

**-విశ్వశాంతిలో వేమన పద్య పోటీలు, -బహుమతులు అందజేసిన ఎంఈఓ.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



వేమన పద్యాలు నైతిక, మానవీయ విలువలు, మాతృభాష పట్ల మమ కారాన్ని , జ్ఞాపకశక్తిని పొందిస్తాయని సత్తుపల్లి మండలం విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమన జయంతిని పరిష్కరించుకొని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 100 పాఠశాలలను వేమన పద్య పోటీలకు ఎంపిక చేశారు. ఈ పోటీలకు విశ్వశాంతి విద్యాలయం ఎంపికైంది. మంగళవారం విశ్వశాంతి లో పద్య పోటీలు జరిగాయి. అనంతరం రాజేశ్వరరావు విజేతలకు ముఖ్యఅతిథిగా విద్యార్థులకు మెడల్స్ ,ప్రశం సా పత్రాలు , వేమన పుస్తకాలు బహుమతులుగా అందజేశారు. ఆయ ^న మాట్లాడుతూ విద్యార్థులలో విలువలు పెంపొందించేందుకు , భాషా సామర్థ్యాల సాధనకు వేమన శతకం చక్కని పరిష్కార మార్గం అన్నా రు. బాల్యం నుంచి మాతృ భాషలో చదవటం ,రాయటం నేర్చు కోవా లని విద్యార్థులకు సూచించారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగే శ్వరరావు మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి విశేష కృషి చేసిన బ్రిటిష్ అధికారి సి. పి .బ్రౌన్ సులభంగా ఉండే వేమన పద్యాలను సమా జానికి పరిచయం చేయడం అభినందనీయమన్నారు. తెలుగు భాష నేర్చుకునే వేమన పద్యాలు ఉపయోగమన్నారు. ఈ కార్యక్రవ ంలో విశ్వశాంతి యాజమాన్యంసత్యనారాయణ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్

**సూర్య ప్రతినిధి, ఖమ్మం**





మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం ఉదయం శానిటేషన్ విసిట్ లో భాగంగా అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా తో కలిసి 21 ,22 ,45 ,50, డివిజన్లో పర్యటించారు. 21,22వ డివిజన్లో రోడ్డును శుభ్రం చేస్తున్నటువంటి స్వీపింగ్ మెషిన్ ని పరిశీలించి రోజుకి ఎన్ని కిలోమీటర్లు ఈ మిషన్ ద్వారా శుభ్రపరుస్తున్నారు. స్వీపింగ్ మిషన్ ఎక్కడెక్కడ పనిచేస్తుంది అనే వివరాలను అక్కడ సశానిటరీ జవాలని అడిగి తెలుసుకోవడం జరిగినది. ఆ డివిజన్లో వర్కర్స్ ఎంతమంది వచ్చారు ఎంతమంది ఆబ్సెంట్ ఉన్నారు అనే వివరాలను తెలుసుకున్నారు. 45 డివిజన్లో పర్యటించి అక్కడ పనిచేస్తున్నటువంటి శానిటేషన్ వర్కర్స్ తో మాట్లాడుతూ రోజు ఏ సమయానికి వస్తున్నారు డివిజన్ వారీగా శానిటేషన్ ప్లాన్ ఉందా లేదా అనేది సంబంధిత జవాన్ ని అడిగి తెలుసుకోవడం జరిగినది. కాలువలు రోడ్లు శుభ్రం చేస్తున్నారా లేదా ఎన్ని రోజులకు ఒకసారి శుభ్రం చేస్తున్నారు శుభ్రం చేస్తున్న విధానాన్ని కమిషనర్ పరిశీలించడం జరిగినది ,50 డివిజన్లో పర్యటించగా అక్కడ పార్కు వద్ద చెత్త, చెత్తకుప్పలని శుభ్రం చేయకుండా ఉండటం గమనించిన కమిషనర్ సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ ని ఎందుకు శుభ్రం చేయలేదని అడగటం జరిగినది.

తక్షణమే శుభ్రం చేసి కుప్పలని తీసివేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ కి చెప్పడం జరిగినది. శానిటరీ ఇన్స్పెక్టర్ ని ఎందుకు శుభ్రం చేయలేదని మీరు పరిశీలిస్తుంది ఇదేనా అని ప్రశ్నించారు. ప్రతి శానిటరీ ఇన్స్పెక్టర్ వారి సంబంధిత డివిజన్లో ప్రతిరోజు పర్యటించి జవాన్లు పరిధి తీరు ఎలా ఉన్నదనేది వారికి సంబంధించిన అన్ని డివిజన్లో పరిశీలించాలని ఆదేశించడం జరిగినది.

## ప్రైవేటు ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి



**కల్లూరు-సూర్య ప్రతినిధి**

కల్లూరులోని డాక్టర్ మాధవి ప్రసూతి ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.. ఆసుపత్రిలో పలు రికార్డులు, స్కానింగ్ రూమ్, ఆపరేషన్ థియేటర్ పరిశీలి ంచారు.. ఆసుపత్రిలో సాధారణ కాన్పులు పెంచి సీజేరి యన్ సెక్షన్లు తగ్గించాలని,లింగ నిర్ధారణ పరీక్షలు చేయ రాదు అని , తగిన కారణం లేకుండా అబార్షన్లు చేయరాదు అని , నిభందనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు ని వైద్యురాలు డాక్టర్ మాధవికి సూచించారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సీతారాం , వైద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్ పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా ఎలమందల జగదీష్ ఏకగ్రీవ ఎన్నిక

**-నగరంలో మోటారు సైకిళ్ళతో భారీ విజయోత్సవ ర్యాలీ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**





ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘ ఎన్నికల్లో ఎలమందల జగదీష్ అధ్యక్షులుగా ఏకగ్రీవం గా ఎన్నికైన సందర్భంగా విజ యోత్సవ సంబరాలు జరుపు కున్నారు. సంఘ సభ్యులు,మిత్రులు రంగులు చల్లుకుని అభినందనలు తెలిపారు .రోటరీ నగర్ లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సంఘం ఆధ్వర్యంలో నగరంలో ప్రధాన కూడళ్ళ ను కలుపుతూ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భ ంగా అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ, తనతో పాటు కార్యదర్శి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యుల ందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నేటి నుంచి ఇంకా తనపై బాధ్యత పెరిగిందని,సంఘంలో ఉన్న ప్రతి సభ్యుడికి ఏ ఇబ్బంది వచ్చిన అందుబాటులో ఉండి ఎల్లవేళలా సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. త్వరలో సంఘంలో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడికి సంఘం ఐడి కార్డు ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో సురభి సైదులు, శ్రీరాముల విజయ్, అద్దంకి పాపారావు, సురభి సందీప్, కొలిపాక రాఘవేందర్, యలమందల శీను, దోమ కొండ నాగేశ్వరరావు, శ్రీపతి రామనాథం,యలవందల కోటయ్య,, శ్రీకాద శ్రీనివాస్, శ్రీరాములు సైదులు,శతకోటి వెంకటేష్,యలమందల రామారావు కొలిపాక రాఘవేంద్రరావు, వంగూరి స్వామి,పాల్గొన్నారు.

## యూనియన్‌లో చేరండి, ఐకమత్యాన్ని చాటండి

**జిల్లా అధ్యక్షులు: ధర్నాసి.**

**కల్లూరు, జనవరి 7(సూర్య న్యూస్):**



ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఎలక్ట్రిషన్ సోదరులందరూ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ట్రేడ్ యూనియన్ లో సభ్యులుగా చేరి ఐకమత్యాన్ని చాటాలని ఆ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్నాసి బాలరాజు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని కప్పల బంధం రోడ్డు ఎదురుగా ఉన్న చారి ఎలక్ట్రికల్ షాప్ ప్రాంగణంలో మండల ఎలక్ట్రిషన్లతో కలిసి ఆ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తోపాటుగా ఆయన నిస్వార్థమైన 40 సంవత్సరముల సేవా చరిత్ర తెలియజేసిన కరపత్రములను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరములు క్రితం ఎలక్ట్రిషన్ల ఆత్మ గౌరవాన్ని గురించి ఆలోచించి వారి సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఒక కమిటీ ఏర్పాటు చేసి నేటి వరకు ఎలక్ట్రీషియన్ల సమాజ సంక్షేమానికి నిస్వార్థపూరితమైన సేవలు అందించిన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్య అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన కోరారు. ఆయన నిస్వార్థపూరితమైన సేవా జీవితం అందరూ తెలుసుకోవాలని జిల్లా కమిటీ అంజయ్య ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటుచేసిన కరపత్రంలను ఆవిష్కరించామని, ఈ కరపత్రాలను ప్రైవేటా ఎలక్ట్రిషన్ సోదరులందరూ తప్పకుండా చదివి ఆయన ఆశయ సాధన కోసం ఏర్పాటు చేసిన యూనియన్ లో సభ్యులుగా చేరి మన ఐకమత్యం చాటాలని పిలుపునిచ్చారు. కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వ కార్మికులకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందరూ పొందే విధంగా కార్మిక శాఖలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఎలక్ట్రిషన్ సోదరులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ మండల అధ్యక్షులు జూపూడి జయరాజు, ఉపాధ్యక్షులు ధర్నా శ్రీ కరుణాకర్ రావు, కమిటీ బాధ్యులు ఇల్లూరి రవి, సాయి చారి ఎలక్ట్రికల్ వర్క్స్ ప్రొప్రైటర్ చారి, ఎస్.కె మోషన్ భాష, నందిగం శ్రీహరి, గుండ్ల బాలాజీ పలువురు ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం

## –సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

బోనకల్, సూర్య మేజర్ న్యూస్ ):




బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద విధానాలు దేశానికి అత్యంత ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. బోనకల్ లోని స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చేందుకే బిజెపి విశ్వ ప్రయత్నాలు చేస్తుందని, ఈ ప్రయత్నాలను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. జమిలి ఎన్నికల విధానం అందులో భాగమే నన్నారు. భారత రాజ్యాంగ ప్రకారం దేశంలో జమిలి ఎన్నికల విధానం సాధ్యం కాదన్న, కేంద్రం లో బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి దేశాన్ని విచ్ఛిన్నం చేసే విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలను దేశ ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను సిపిఎం నిరంతరం వ్యతిరేకిస్తుందన్నారు. పెట్టుబడిదారీ విధానాలను అమలు చేసే పాలకులను తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. రాష్ట్ర మహాసభల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట పట్టనున్నట్లు ఆయన తెలిపారు. అధికారం కోసం ఇబ్బడి ముబ్బడి గా హామీలు వర్షం కురిపించటం, అధికారంలోకి రాగానే వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయటం బూర్జువా పార్టీలకే సరిపోతుందన్నారు. బూర్జువా పార్టీలన్నీ ఒకే విధానాలను అమలు చేస్తున్నాయని విమర్శించారు. బిజెపి బూర్జువా విధానాలతో పాటు అదనంగా మతోన్మాద విధానాలను అమలు చేస్తుందన్నారు. అందువలన బిజెపి దేశానికి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.

**ప్రజా పోరాటాల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

ప్రజా పోరాటాల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సిపిఎం జిల్లా మహాసభల అనంతరం రానున్న ఆరు నెలల పాటు సిపిఎం క్షేత్రస్థాయిలో ప్రజా పోరాటాల నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయకుండా తాత్సారం చేస్తుందన్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో లబ్ధి పొందేందుకే రైతు భరోసా, నిరుపేదలకు 12 వేల రూపాయలు అమలు చేస్తామని హడావుడిగా ప్రకటించిందన్నారు. ఏ ఒక్క పథకం పూర్తిస్థాయిలో అమలు చేయటం లేదన్నారు. అరకొరగా పథకాల అమలు చేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమల కోసం సిపిఎం ఆరు నెలల పాటు ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. ఈ పోరాటాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. రానున్న రెండు నెలల పాటు గ్రామాలలో ప్రజా సమస్యలను గుర్తించడం జరుగుతుందన్నారు. గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో ఆందోళ నలు, పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయి అమలు చేశామని ముఖ్యమంత్రి ప్రకటించడం బాధ్యతా రహిత్యం అన్నారు. రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను వెంటనే అమలు చేసి తీరాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడారు. సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ మాజీ ఎంపీపీలు తుళ్లూరు రమేష్ చిట్టి మోదు నాగేశ్వరరావు నాయకులుబంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, గుద్దురు ఉమ, నల్లమోతు వాణి, దొండపాటి సత్యనారాయణ, బంధం వెంకటరాజు, పసుపులేటి నరేష్, నోముల పుల్లయ్య, తెల్లాకుల శ్రీనివాసరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శిలు, ప్రజాసంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సీనియర్ నేత ఉమ్మనేని కోటయ్య పై బహిష్కరణ వేటు

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):

సీపీఎం సీనియర్ నేత ఉమ్మనేని కోటయ్యపై సిపిఎం మధిర డివిజన్, బోనకల్ మండల కమిటీ ల కార్యదర్శులు మడిపల్లి గోపాల్ రావు, కిలారు సురేష్ లు సిపిఎం పార్టీ నుండి బహిష్కరణ వేటు వేశారు. ఆ పార్టీ మండల కమిటీ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం బోనకల్ లోని స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగింది. మండలంలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఉమ్మనేని కోటయ్య పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడుతున్నట్లు ఆరోపణల నేపథ్యంలో పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. క్రమశిక్షణ రాహిత్యం, శత్రు పార్టీలతో చేతులు కలిపి సిపిఎం పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరించడం, సిపిఎం నాయకులు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం వంటి ఆరోపణలు పార్టీ సమావేశంలో రుజువైనందున బహిష్కరించినట్లు ప్రకటనలో తెలియ జేశారు. ఈ విషయాన్ని పార్టీ శ్రేణులుప్రజలు గమనించాలని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):

తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్స్ మేరకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబాలకు మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఉమ్మనేని బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళ్యాణపు నాగేశ్వరరావు ల చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎనగళ్ల మురళి, సాధం కొండలు, ఉమ్మనేని రమేష్, మనోజ్ కుమార్ మంద తిరుమల రావు, పుల్లయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవనపై, బిజెపి కార్యాలయంపై జరిగిన దాడులను ఉపేక్షించం

## – డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:–

హైదరాబాదులో గాంధీ భవన్, బిజెపి కార్యాలయాలపై జరిగిన దాడులపై ఉపేక్షించం అని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు . మంగళవారం ఎరుపాలెం పర్యటనలో భాగంగా వెంకటాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైందవ సంస్కృతి, భారతీయ సంస్కృతి గురించి బాగా గొప్పలు మాట్లాడే బిజెపి నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు, ఢిల్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రమేష్ బిధోరి పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ , పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడిన మాటలను భారతదేశంలో స్త్రీల పైన గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు ఖండించాలి అని అన్నారు .బిజెపి కార్యాలయం, గాంధీభవన్ పై జరిగిన దాడులను ఉపేక్షించం.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా అమలు చేస్తాం అని,ఎవరు ఎవరిపై దాడులు చేసినా చట్టం తన పని తాను చేసుకుపోతుంది అని అన్నారు . అసెంబ్లీలో కూడా ఇదే విషయాన్ని చెప్పాం అని,బిజెపి కార్యాలయంపై యువజన కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ఉప ముఖ్యమంత్రిగా నేను,పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఖండించామని అన్నారు.బిజెపి కార్యాలయంపై యువజన కాంగ్రెస్ నాయకులు కొంతమంది దాడి చేసిన విషయం పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తెలియదు అని అన్నారు . వారితో నేను ఇప్పుడే ఫోన్ లో మాట్లాడాను అని అన్నారు.కొంతమంది బిజెపి నాయకులు దాడి గురించి వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు అని, ముందుగా మీ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పండి. సంస్కృతి, సంస్కారం నేర్పండి , ప్రియాంక గాంధీ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలపై బిజెపి కేంద్ర నాయకత్వం దేశానికి క్షమాపణ చెప్పాలి అని అన్నారు .దేశ సంస్కృతిని దిగజార్చే పరిస్థితి తెచ్చినందుకు బిజెపి నాయకులు సిగ్గుపడాలి దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా, రాజీవ్ గాంధీ కుటుంబ సభ్యురాలు ప్రియాంక గాంధీ పై బిజెపి నాయకుడు... చేసిన అనుచిత వ్యాఖ్యలను దేశం పైన ప్రేమ, అభిమానం, స్త్రీల పైన గౌరవం ఉన్నవారు జీర్ణించుకోలేకపోతున్నారు అని అన్నారు .ప్రియాంక గాంధీ పట్ల బీజేపీ నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలను రెండు రోజులుగా కేంద్ర నాయకత్వం ఖండించకపోవడం విచారకరం అని అన్నారు. ప్రియాంక గాంధీ పై బిజెపి నాయకుడు చేసిన వ్యాఖ్యలను జీర్ణించుకోలేక తాత్కాలిక ఆవేశంతో కొంతమంది యువజన కాంగ్రెస్ నాయకులు బిజెపి కార్యాలయం పైన దాడి చేయడాన్ని నేను ఖండించానని అన్నారు.ఈ ఘటనను పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా ఖండించారని అన్నారు. రాజకీయ పార్టీల కార్యాలయం పై దాడులు చేయడం గాంధీ సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న కాంగ్రెస్ పార్టీ సంస్కృతి కాదు అని, అహింసా,గాంధేయ మార్గంలో ఎదుటివారి తప్పులను ఎత్తిచూపుతో ప్రజాస్వామ్యంగా ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబెట్టడమే తప్ప భౌతిక దాడులను కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎప్పుడు ప్రోత్సహించదు అన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన భావ స్వేచ్ఛ హక్కును వినియోగించుకొని తమ భావాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అన్నారు . రాజకీయ పార్టీల కార్యాలయాలపై



దాడులు చేయడాన్ని ఖండిస్తున్నాం. ఇటువంటి చర్యలకు ఏ పార్టీ కూడా పాల్పొడ కూడదని అన్నారు. పార్లమెంట్ సభ్యురాలు కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీపై మాజీ ఎంపీ, బిజెపి నాయకులు రమేష్ బిదోరి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించకుండా బిజెపి నాయకత్వం కండ్లు మూసుకొని నిద్ర పోతుందా? రెండు రోజులు అవుతున్న ఎందుకు ఖండించలేదు? బిజెపి కేంద్ర నాయకత్వం ఇప్పటికే స్పందించి రమేష్ బిదోరిని సస్పెండ్ చేసి ఉండాల్సింది. కనీసం స్పందించ లేదు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని ప్రోత్సహించేలా బిజెపి కేంద్ర నాయకత్వం గాలికి వదిలేయడం తగదు అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ. దుర్గాప్రసాద్,ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి ,సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలను బలపరచండి:

## – సిపిఎం మండల కార్యదర్శి రాజు...

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....
కష్టజీవుల శ్రమను దోచుకుంటున్న దోపిడిదారుల పై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ.. శ్రమజీవుల తరపున నిత్యం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తున్న సిపిఎం ను ఆదరించి, ప్రజా ఉద్యమాలను బలపరచాలని సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ (రాజు) పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఫండ్ క్యాంపియన్ లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ రైతంగ పోరాట త్యాగాల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని కొనసాగుతున్న శ్రమజీవుల పార్టీ సిపిఎం ప్రైవేటీకరణ ముసుగులో మూడు దశాబ్దాలుగా దేశ సంపదను కార్పొరేట్ దోపిడీ గద్దలకు దోచిపెడుతున్న కేంద్ర పాలకులపై రాజీలేని పోరాటాలు 17 సార్వత్రిక సమ్మెలు నిర్వహించిన చరిత్ర సిపిఎం పార్టీ కే సొంతం.అలానే నిత్యవసర ధరలు తగ్గించాలని ,పేద మధ్యతరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించి సంపన్నుల నుండి వసూలు చేయాలని పోరాడుతుందని ,మతం పేరుతో మంటలు, కులం పేరుతో కుంపట్లు ,ప్రాంతాల పేరుతోవివాదాలు, దేవుడు పేరుతో రాజకీయాలు, ఎన్నికల బాండ్ల పేరుతో అంతులేని అవినీతి అక్రములపై రాజులేని పోరాటాల నిర్వహిస్తున్నా పార్టీ సిపిఎం అన్నారు. గత పాలకుల విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించి, పోడు రైతులకు హక్కుపత్రాలు సాధించామని, ధాన్యం కొనుగోలు కోసం, గిట్టుబాటు ధర కోసం, పంట నష్టపరిహారం, రైతు రుణమాఫీ



కోసం, కౌలు రైతుల సమస్యలపై ఎన్నో ఉద్యమాలు, నిర్వహించామని. నేడు అధికార పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు కోసం నిరంతరం పోరాడుతున్నామని, ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడుతూనే ఉంటామని తెలియజేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం కోసం, ప్రజల చైతన్య పరచడం కోసం ఎన్నో కార్యక్ర మాలు నిర్వహించామని, జిల్లాలో నిరుపేదలకు 6 కేంద్రాలలో ప్రతినెల వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, అలాగే పేద విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాకు మీరు ఇచ్చే ప్రతి రూపాయి ప్రజా పోరాటాలకు, ప్రజా సేవలకు వినియోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి, కర్ణబాబు, గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు వెంగళరావు పాల్గొన్నారు.

# ముఖేష్ చంద్రకర్ హత్య కేసులో దోషులను శిక్షించాలి

## –నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–
యువ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్య కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, గౌరవాధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ముఖేష్ చంద్రకర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ తల్లాడ మండలంలోని రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ మాట్లాడుతూ చత్తీస్గఢ్ రాష్ట్రంలో బస్తార్ జిల్లా బీజాపూర్ లో ఓ జాతీయ ఛానల్ లో యువ జర్నలిస్టుగా పనిచేస్తూ ముఖేష్ చంద్రకర్ 120 కోట్ల రోడ్ల నిర్మాణం ప్రాజెక్టులో భారీ కుంభకోణాన్ని వెలికి తీశారనే కక్ష సాధింపు చర్యగా కాంట్రాక్టర్,జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ను అత్యంత కిరాతకంగా హతమార్చిన దోషులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలని,పత్రికా స్వేచ్ఛను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలని వారు కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులు చలపతి గౌడ్,మోదుగు జయరాజు,




రుద్రాక్ష నరసింహచారి,గొడ్ల బాబురావు,మెహరాజ్ ,శేషగిరిరావు,లాజర్, నారపోగు ప్రసాద్,నరసింహారావు,బోనాసి శ్రీనివాసరావు,ఏసు,దారెల వెంకటేశ్వరావు,జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు శాస్త్రీయ పద్ధతులతో అభివృద్ధి సాధించాలి

## –జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
మత్స్యకారులు శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించుకుని అభివృద్ధి సాధించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్ సూచించారు.మండలం లోని బైరవునిపల్లి లో మత్స్యకారులకు ఐసీఏఆర్–సీఐఎఫ్ఏ, ఆర్ఆర్సీ విజయవాడ వారి ఆధ్వర్యంలో చేపల పెంపకం పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మారుతున్న కాలానుగుణంగా మత్స్య రైతులు నూతన పద్ధతులను పాటించాలని సూచించారు.మత్స్య రంగం అభివృద్ధి కి తోడ్పాటు ను అందించాలని కోరారు. రాష్ట్రం,జిల్లా ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. చేపల పెంపకం పై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు.ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మత్స్య పాలిటిక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్,శాస్త్రవేత్తలు రమేష్ రాథోడ్,అజిత్ కేశవ్, సిబ్బంది రాజు,శంకర్, చాపల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు పెద్దపాక రామదాసు, ప్రధాన కార్యదర్శి పెద్దపాక వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షుడు పెద్దపాక వెంకటేశ్వర్లు,పి.మదర్,పి. వెంకటేశ్వర్లు,మైసూల్,పెద్ద పాక ముత్తయ్య,రాములు,జకరయ్య తదితరులు పాల్గొన్నారు.





# రహదారుల పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–


మండల పరిధిలోని మీనవోలు, పెగళ్ళపాడు, ఎర్రుపాలెం, ఎస్సీ కాలనీ, తెల్లపాలెం,కంద్రిక, జమలాపురం, వెంకటాపురం గ్రామాల్లో మంగళవారం 1 కోటి 47 లక్షల 70 వేలు సిసి రోడ్లకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం ఎర్రుపాలెం టౌన్ నుండి పెగ్గళ పాడు బ్రిడ్జి వరకు డ్రైవర్ తో నాలుగు లైన్ల రహదారుల విస్తరణకు రూ.18 కోట్ల తో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సత్యనారాయణపురం గట్ల గౌరారం 10 కోట్ల విలువగల బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి , డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొగ్గల గోవర్ధన్ రెడ్డి, అనుమోలు వెంకట కృష్ణారావు, కంచర్ల వెంకట నరసయ్య, ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్,ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మీడియా మండల చైర్మన్ మల్లెల లక్ష్మణరావు, ఎర్రమల పూర్ణచంద్రారెడ్డి, టి .నాగిరెడ్డి , బండారు. రామారావు, మొగిలి అప్పారావు,దేవరకొండ రాజీవ్ గాంధీ,జి.బాబురావు,యన్నం పిచ్చిరెడ్డి,బి భాస్కర్, దేవరకొండ శ్రీను, పురుషోత్తం రాజు, రాము, డి.పుల్లారావు, యరమల శ్రీనివాస్ రెడ్డి, పసుపులేటి వెంకటనారాయణ, వేజెండ్ల నవీన్ కుమార్, రత్నాల్ రెడ్డి,సముద్రాల పురుషోత్తం, షేక్. సల్మా షాబాషా, వేమిరెడ్డి వెంకటరెడ్డి,బుర్ర వెంకటనారాయణ, జాన్ బాషా, పిల్లి బోస్, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సరీలో మొక్కల పెంపకం పై దృష్టి సారించాలి

## –ఎంపీడీఓ.యం.యర్రయ్య

నేలకొండపల్లి సూర్య మేనేజర్ న్యూస్



నర్సరీలలో మొక్కల పెంపకం పై దృష్టి సారించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు.మండలం లోని వివిధ గ్రామాలలో మంగళవారం పర్యటించారు.నర్సరీల ను సందర్శించి సిబ్బంది కి తగిన సూచనలు, సలహాలు అందించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెక్ సర్వే ను చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామపంచాయతీ నర్సరీల ద్వారా వచ్చే ఏడాది మొక్కల పెంపకం కోసం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇప్పటికే చాలా వరకు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.మిగిలిన నర్సరీలలో పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.పాత వాటి స్థానంలో నూతనంగా కన్వర్షన్ కోసం మొక్కలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.వచ్చే ఏడాదిలో మండలం లోని వివిధ గ్రామాలలో చేపట్టే పనులను గుర్తింపు కోసం ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి సిద్ధం చేసినట్లు తెలిపారు.కూలీలకు పనుల కొరత లేకుండా తగిన పని దినాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు సూపర్ వేగంగా పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఇందులో పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కనకగిరి గుట్టలకు వచ్చే పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి





**పర్యటకుల కోసం అటవీ ప్రాంతంలో సూచిక బోర్డులు ఏర్పాటు**

**పర్యాటకులకు పసందైన గిరిజన వంటలు**

**పర్యాటకుల బృందానికి ప్రత్యేకంగా గార్డ్ ఏర్పాటు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** త్వరలో జరగబోయే ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యాటకులు బెండలపాడు లోని కనకగిరి గుట్టలను సందర్శిస్తారని వారికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను బ్యాంబో క్లస్టర్ సభ్యులను కోరారు. మంగళవారం బెండలపాడు లోని బ్యాంబో క్లస్టర్ ను జిల్లా కలెక్టర్ స్థానిక అధికారులతో కలిసి సందర్శించారు. ఈనెల 11వ తేదీన జరగబోయే ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేశ విదేశాల నుంచి భద్రాచలం సీతారామచంద్రస్వామి నీ దర్శించుకునేందుకు భక్తులు, పర్యాటకులు, వేల సంఖ్యలో వస్తుంటారు. అందులో భాగంగా బెండాలపాడు ఉన్న కనకగిరి గుట్టలను కూడా సందర్శించేందుకు పర్యాటకులు వచ్చే అవకాశం ఉన్నందున అక్కడ పర్యటనకు తీసుకోవాల్సిన వసతులపై, రక్షణపై, స్థానిక అధికారులు గిరిజనులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యాటక కేంద్రంగా అంచెలంచెలుగా ప్రసిద్ధి చెందుతుందన్నారు. అందులో భాగంగా చంద్రుగొండ మండలంలోని కనకగిరి గుట్టలు కూడా పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయన్నారు. ముక్కోటి స్వామివారి దర్శనం అనంతరం భక్తులు కనకగిరి గుట్టలను సందర్శించే అవకాశం ఉన్నందున ఇక్కడకు వచ్చే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక గిరిజనులు, అధికారులు, పగడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా పర్యాటకులు అటవీ ప్రాంతంలో సందర్శించే సమయంలో వారికి దారి మార్గం అర్థమయ్యేలా 200 మీటర్లకు ఒక సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని. ప్రతి 20 మంది పర్యాటకుల బృందానికి ఒక గార్డును, అలాగే ప్రతి పర్యాటకుడికి ఒక చేతి కర్రను, పర్యాటకులకు మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. పర్యాటకులు సందర్శించే సమయంలో వారికి కావాల్సిన ఆహారం, వసతి ఏర్పాట్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ఆదివాసి వంటకాలను పర్యాటకుల కోసం ప్రత్యేకంగా వండి వడ్డించాలన్నారు. అలాగే పర్యాటకులు ఉండేందుకు వీలుగా గుడారాలను సైతం ఏర్పాటు చేసుకుంటే పర్యాటకుల సంఖ్య అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. బ్యాంబో క్లస్టర్ ద్వారా ఎదురు ఉత్పత్తులతో హిల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యాలు, అపాయం, కలవకుండా స్థానికులే మార్గదర్శకులుగా ఉండి వ్యవహరించాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా ఈ ప్రాంతం భవిష్యత్తులో మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే రాబోయే రోజుల్లో స్థానికులకు ఆదయ మార్గంగా ఉంటుందని. ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. అనంతరం ఆదివాసీలు ప్రత్యేకంగా తయారుచేసిన వంటకాలతో కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, బ్యాంబో క్లస్టర్ చైర్మన్ వీసం నాగభూషణం, వైస్ చైర్మన్ మల్లం కృష్ణయ్య, ఐకెపి మహిళా సమైక్యాలు, గిరిగిన యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మండల ప్రజా ప్రతినిధులు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండలంలోని వివిధ గ్రామాలనుండి లబ్ధిదారులు 19 మందికి శస్త్ర చికిత్స అనంతరం అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సుమారు ఆరు లక్షల రూపాయల చెక్కులను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు మంగళవారం క్యాంపు కార్యాలయంలో మండల ప్రజా ప్రతినిధులు అందజేశారు. ఈ చెక్కులను అందజేసిన ప్రజాప్రతినిధులలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మండల వైస్ మాజీ ఎంపీపీ మండల రాము, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మండల అధ్యక్షులు పులి సైదులు, సుదిమల్ల మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మండల నాయకులు ప్రసన్నకుమార్ యాదవ్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాటి బిక్షం, రాగబోయిన గూడెం మాజీ సర్పంచ్ రాము, మాజీ ఎంపిటిసి బియ్యని రాము, ఉన్నారు. రియంబర్స్మెంట్ (చికిత్స తర్వాత) చెక్కులు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్

**ఈనెల 26న రైతు భరోసా తో రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం**

**తెలంగాణ ఉద్యమకారుడు,కాంగ్రెస్ నాయకులు వేల్పుల**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు,ప్రవేశ పెట్టిన పథకాలను అమలు చేస్తుందని తెలంగాణ ఉద్యమకారుడు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వేల్పుల నరసింహారావు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం రెండు లక్షల లోపు రైతు రుణాన్ని మాఫీ చేసిందన్నారు.రైతులు పండించిన సన్న వడ్లు క్వింటాకు రూ 2320 లు అందిస్తూ అదనంగా రూ 500 బోనస్ ప్రకటించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.ఈనెల 26 న రైతులకు, రైతు కూలీలకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించబోతుందని,తద్వారా వారి ఖాతాల్లో రెండు విడతలుగా నగదును జమ చేసి రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ,గురుకుల హాస్టల్లోని విద్యార్థులకు మెస్ చార్జీలను 40 శాతానికి పెంచిందని,16 సంవత్సరాలుగా సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను పెరగలేదని,హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను పెంచి హాస్టల్ లొ చదువుకునె విద్యార్థుల అభ్యునతిని ప్రోత్సహించిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీ ల్లోని రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంట గ్యాస్ కు రూ 500 ల సబ్సిడీ వంటి హామీలు అమలు జరుగుతున్నాయని,మరికొన్ని పథకాలు అమలుకు రూపాకల్పన జరుగుతోందన్నారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజలనుంచి అత్యంత ఆదరణ లభిస్తుందన్నారు. ఇదే ఉత్సాహంతొ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో భారీ విజయాలు సాధిస్తామని వేల్పుల నరసింహారావు ధీమా వ్యక్తం చేశారు.

# కందకాలు తవ్వించిన అధికారులు



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** బూర్గంపాడు మండలంలో చాలాకాలం నుంచి అడ్డూ అదుపూ లేకుండా సాగిన 'ఇసుక అక్రమ రవాణా'కు అడ్డుకట్ట వేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు ఆరంభించింది. ఈ మేరకు బూర్గంపాడు మండలంలో పలు ప్రాంతాల్లో ఇసుక అక్రమరవాణా చేస్తున్న దారులకు అడ్డంగా కందకాలు తవ్వించే పనులు మంగళవారం చేపట్టారు. జిల్లా మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సహా ఆ శాఖ సిబ్బంది, బూర్గంపాడు మండలం రెవెన్యూ, పోలీసు శాఖల సిబ్బంది కలిసి కందకాల పనిని చేపట్టారు. అధికారులు ముందుగా మండలం పరిధిలోని పినపాకపట్టీనగర్ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా కోసం ఉపయోగిస్తున్న రహదారికి అడ్డంగా కందకాలు(గోతులు) తవ్వించారు. ఆ తర్వాత ఈ బృందం బుడ్డగూడెంలో కిన్నెరసాని నది నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు ఫిర్యాదులున్న ప్రాంతంలోనూ కందకాలు తవ్వించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్, రెవిన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## చత్తీస్గడ్ జర్నలిస్ట్ హత్యకు నిరసనగా ఇల్లందు జర్నలిస్టుల నిరసన

**నిందితులను కఠినంగా శిక్షించాలి... గుర్రం రాజేష్**



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బస్తర్ జిల్లా బీజాపూర్ ఎన్డి జాతీయ చానల్ రిపోర్టర్ గా పనిచేస్తున్న ముఖేష్ చంద్రకర్ ను అతి పాషవికంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ ఇల్లందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు స్థానిక బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట పాత్రికేయులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేష్ మాట్లాడుతూ ఆ రాష్ట్రంలో రూ. 120 కోట్ల రోడ్లు, ప్రాజెక్టులకు సంబంధించిన అవినీతి కుంభకోణాన్ని సదరు జర్నలిస్టు బయట పెట్టడంతో అతనిపై కక్ష కట్టి అతి పాశవీకంగా హత్య చేయించారని పేర్కొన్నారు. దోషులు ఎంతటి వారైనా ఛత్తీస్గడ్ పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు శనిగారపు రాజేష్, ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్, కోశాధికారి మాటేటి మధు, ఎ. డానియల్, దాస్యం సురేంద్రబాబు, ఎస్.నందు, సిహెచ్ సంతోష్, బత్తుల రాధాకృష్ణ, గౌరిశెట్టి విజ్ఞాన్, చాంద్ పాషా, ఎ ఎస్ రావు, సలీం, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపిన పింగళి నరేష్



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర రెవెన్యూ, సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని పట్టణ సీనియర్ కాంగ్రెస్ యువ నాయకులు మున్నూరు కాపు నియోజకవర్గ కోఆర్డినేటర్ హెూండా షోరూం అధినేత పింగళి నరేష్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఇల్లందుఆర్యవైశ్య, ఫెర్టిలైజర్ నియోజకవర్గ అధ్యక్షులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పడిదల నవీన్, కాంట్రాక్టర్ చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** - మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్)2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి బోడా కృష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లక్ష్మీనరసయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ శ్రీనివాస రావు, ఎస్ శాంత కుమారి, ఎన్ గురుమూర్తి, పి రామనాథం, పి ఉమామహేశ్వరి, జి వెంకటేశ్వర్లు, కే లలిత,బి సునీత, జివిఆర్ ప్రసాద్, వి శకుంతల, జి నాగ రమేష్, టి ప్రతాపరెడ్డి, జి ఉపేంద్రమ్మ, వి ఉదయ్‌సేత్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండాయిజానికి బిజెపి బెదరదు - మాలోత్ గాంధీ నాయక్



**లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )**- కాంగ్రెస్ గూండాయిజానికి బీజేపీ బెదరదని బీజేపీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు బానోత్ గాంధీ ధ్వజమెత్తాడు. సోమవారం హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి కార్య కర్తలపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఇలాంటి గూండాయిజం వలన బీజేపీ కార్యకర్తలకు భయం కలిగించదని తెలిపారు. ఈ అవమానకర చర్యకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలి



### గుండాల ఎస్సై రాజమౌళి

**గుండాల, సూర్య (మేజర్న్యూస్)**- వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని గుండాల ఎస్సై రాజమౌళి సూచించారు. రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించకుండా రోడ్డు పై నిర్లక్ష్యం గా వాహనాలు నడపడం వలన ప్రతి సంవత్సరం కొన్ని వేల మంది మరణిస్తున్నారని, గాయాలా బారిన పడి కొన్ని లక్షల మంది ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవటం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. అదేవిధంగా మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, ఎవరైనా 18 సంవత్సరంలు నిండకుండా డ్రైవింగ్ చేసేవాళ్లకు, వారితో పాటు తల్లి తండ్రులతో పాటు ఓనర్ పై కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు. మానవ శరీరంలో ముఖ్యమైన అవయవం తల అని దానిని సురక్షితంగా ఉంచుకోవాలంటే మోటార్ సైకిల్ డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కార్ లో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని స్కూల్ పిల్లల ఆటోలు పరిమితికి మించి ఎక్కించుకో రాదని, మద్యం త్రాగి వాహనాలు నడిపి ఎదుటి వారి మరణం కు కారణమైతే వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాల భారిన పడవద్దని సూచించారు.

## ఎన్ఎండిసి కర్మాగారంలోని కాంట్రాక్టు కార్మికులకు కనీస పనిదినాలు ఇవ్వాలి

### రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ ,సూర్య(మేజర్ న్యూస్)**- పాల్వంచలోని ఎన్ఎండిసి కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస పనిదినాలు చూపించాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. మంగళవారం ఎన్ఎండిసి అధికారులు ఎం శ్రీధర్, డి రాజు లతో కొత్వాల, సాబీర్ పాషా సమావేశమయ్యారు. గత 30 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో ఎన్ఎండిసి లో పనిచేస్తున్న 51 మంది కాంట్రాక్టు కార్మికులకు వేతన దినాలు సరిపోకపోవడాన్ని వారు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన అధికారులు కార్మికులకు నెలకు 10 పని దినాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎండిసి



అధికారులు ఎం శ్రీధర్, డి రాజు, ఐఎన్ టియూసి కార్యదర్శి బానోత్ బాలు నాయక్, అధ్యక్షులు సకినాల కోటేశ్వరరావు, ఏఐటియూసి కార్యదర్శి అల్లి కాంతయ్య, మానిక్ చంద్, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## రైతు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటాం

### రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ ,సూర్య(మేజర్ న్యూస్)**- రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం జిల్లా వైరా వ్యవసాయ మార్కెట్లోల ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిలాల్ల సహకార మార్కెటింగ్ శాఖ(డిసిఎంఎస్) ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కొత్వాల సందర్శించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యంలోని తేమ శాతాన్ని, సన్న ధాన్యం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్లోని రైతులనుద్దేశించి కొత్వాల మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం అమ్మిన ప్రతి రైతుకు ప్రభుత్వం మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500లు ప్రభుత్వ బోనస్ కూడా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు.రైతు సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం,



ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పెద్దపీట వేస్తున్నారని కొత్వాల అన్నారు. ఒకే దఫారా.2లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని, రాష్ట్రవ్యాప్తంగ సుమారు రూ.25వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు. రైతులకు ధాన్యం క్వింటాలకు రూ.500లు బోనస్ ఇస్తుందని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ కె.సందీప్, వైరా ఏఎంసి సూపర్వైజర్ విజయలక్ష్మి, సెంటర్ ఇంచార్జి డి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 9న డిమాండ్ డే జరపండి

### రాష్ట్ర అధ్యక్షులు కెచ్చల రంగారెడ్డి, ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్యులు పిలుపు

**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )** - రైతులు కూలీలు సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న డిమాండ్లను ప్రచారంలోకి తీసుకు రావడం కోసం అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో జనవరి 9న నిర్వహిస్తున్న ఆల్ ఇండియా డిమాండ్ డే ని వివిధ వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం అధ్యక్షులు కెచ్చల రంగారెడ్డి, ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య లు పిలుపునిచ్చారు. . మంగళవారం కొత్తగూడెం కేంద్రంలో డిమాండ్ డే గోడపత్రికలను ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడుతూ "విత్తనాల నుండి మార్కెట్ వరకు, రైతులకు భారత ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని, 23 డిసెంబర్ 2024న భారత ప్రభుత్వం తరపున వివిధ జాతీయ వార్తా పత్రికల్లో మొదటి 'పేజీ ప్రకటనల ద్వారా మోడీ ప్రభుత్వం ఊదరగొట్టిందని , వ్యవసాయ మంత్రిత్వ శాఖ తన బడ్జెట్ కేటాయింపులను 2014-15 నుండి 2024-2025 వరకు ఐదు ఇంతలు పెంచినట్లుగా, ఫలితంగా రైతులు సంపన్నులయ్యారని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, వాస్తవ పరిస్థితి దానికి విరుద్ధంగా ఉందని వారు అన్నారు.అదే విధంగా వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి ) ఐదు రెట్లు పెంచారా? అని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. "రైతుల" జీవిత అనుభవాలు వ్యవసాయ కూలీలు, అసంఘటిత, ఐసీడీఎస్,



మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు ఐదు రెట్లు పెరిగాయా? అని వారు ప్రశ్నించారు.మోదీ పాలనలో "ఐదు రెట్లు పెంచండి" అని జుమ్లా ప్రచారం చేస్తున్నప్పటికీ, వాస్తవానికి గత పదేళ్లలో నాలుగు ఫ్లాగ్ షిప్ పథకాల్లో బడ్జెట్ కేటాయింపులు ప్రజా పంపిణీ వ్యవస్థ (%ఉపా%), ఎన్ఆర్ఆజిఎ, ఐసిడిఎస్ మరియు మిడ్ డే మీల్స్ మోడీ పాలనలో నిర్వీర్యమయ్యాయని విమర్శించారు. భూమి లేనివారికి భూమి, ఆకలితో ఉన్నవారికి ఆహారం, ఇల్లు లేనివారికి ఇల్లు మరియు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని ఏ ఐ యూ కె ఎస్ దేశవ్యాప్త రైతాంగ ఉద్యమాన్ని చేపట్టిందని, ఉద్యమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెచ్చల కల్పన, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాయిని రాజు, మాచర్ల సత్యం, ఈసం శంకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, ప్రధాన కార్యదర్శి కల్లూరు కిషోర్, సహాయ కార్యదర్శి బానోతు ధర్మ, నాగేశ్వరావు సింగన్న తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ జిఆర్ఈఏ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )**- మండలపరిధిలోని కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం( టిఎస్ జిఆర్ఈఏ) నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో టిఎస్ జిఆర్ఈఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఈజీఆర్ వెస్లీ, ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకటేశ్వర రావు, గౌరవాధ్యక్షులు ఎస్ ఆనంద కుమార్, తదితరులు ఉన్నారు.



# గిరిజనేతరులు సాగు చేసే పోడు భూములకు పట్టా హక్కు పత్రాలు ఇవ్వాలని వినతి




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలం రామచంద్రునిపేట గ్రామంలో పోడు భూములు సాగుచేసే గిరిజనేతర రైతులకు పోడు పట్టాలివ్వాలని కోరుతూ బేతంపూడి పిఏసిఎస్ అధ్యక్షుడు లక్కినేని సురేందర్ రావు ఆధ్వర్యంలో రైతులు టేకులపల్లి తహసీల్దార్ నాగాభవానికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. గిరిజనులతో కలిసి ఐదు తరాలకు పైగా నివసిస్తున్నామని, పోడు సాగు చేస్తున్నామని ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో, రాష్ట్రము ఏర్పడ్డాక కేసిఆర్ ప్రభుత్వంలో కూడా సర్వే చేశారని తెలిపారు. అటవీ శాఖ అధికారుల సూచనా మేరకు మూడు తరాలుగా నివాసం ఉంటున్నట్లు ఆధారాలు ఇచ్చామని తెలిపారు. హరితహారం పేరుతో తమ భూములు అటవీ శాఖ అహంధికారులు లాక్కొని మొక్కలు నాటడంతో రామచంద్రునిపేటకు చెందిన భూషణం అనే వ్యక్తి దిగులుతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని వివరించారు. తమ జీవనాధారం పోకుండా చూసి పట్టాలు ఇచ్చేలా చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, నాయకులూ ఈసాల ఉపేందర్, బుర్ర కృష్ణ, రామచంద్రునిపేటకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# అటవీ ఫారెస్ట్ రూల్స్ ప్రకారమే పర్యాటకులు సందర్శిస్తారు

## నడక మార్గంలోనే కనకగిరి గుట్టను సందర్శిస్తారు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** అడవి ఫారెస్ట్ రూల్స్ ప్రకారమే పర్యాటకులు కనకగిరి గుట్టలను సందర్శిస్తారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం బెండలపాడు గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ను తల్లాడ డిప్యూటీ రేంజ్ అధికారి సురేష్ కుమార్ తన సిబ్బందితో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కనకగిరి గుట్టలను సందర్శించే పర్యాటకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అటవీ సంరక్షణ పై, చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ కు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అటవీ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాల్సిందేనన్నారు. వచ్చే పర్యాటకులు కూడా బెండాలపాడు గ్రామ శివారులోని బ్యాంబో క్లస్టర్ వద్దకు చేరుకొని తమ వాహనాలను ఇక్కడే పార్కు చేసుకొని కాలిబాటన కనకగిరి గుట్టలను సందర్శిస్తారన్నారు. అలాగే అడవిలోకి నిప్పు కు సంబంధించిన వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో కూడా పంపే ప్రసక్తే లేదన్నారు. వచ్చే పర్యాటకులు కూడా బ్యాంబో క్లస్టర్ వద్దనే భోజనాలు చేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అటవీ సంరక్షణను ఎవరు ఉల్లంఘించిన అట్టివారిని ఉపేక్షించేది లేదన్నారు. కనకగిరి హిల్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకంగా పర్యాటక కేంద్రం కాబోతున్న తరుణంలో ఈ ప్రాంతంలో ఉన్న ఆదివాసి గిరిజనులకు, యువతకు, వ్యాపారస్తులకు, ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మలకుంట బీట్ ఆఫీసర్ లావణ్య, స్ట్రైక్ ఫోర్స్ మునీర్, నవీన్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని నిర్మూలించండి



**చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ (–** క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ముమ్మర కృషి కార్యక్రమం "నిక్షయ్ షివిర్" లో భాగంగా మంగళవారం పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ నెహ అమ్రిన్ గారి ఆధ్వర్యంలో, పెనగడప గ్రామాల పరిధి లోని రాంపురం ప్రజలకు క్షయ వ్యాధి పై అవగాహన , అనుమానితుల గుర్తింపు, శాంపిల్ సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన క్షయ వ్యాధి తీవ్రంగా ఉన్న 347 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలు ఉన్నాయని అన్నారు . అందులో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకటి అని కాబట్టి క్షయ వ్యాధిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ చర్చించుకుని అవగాహన పెంచుకొని దానిని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని కోరారు. లేనిచో క్షయ వ్యాధి బారిన పడి మరణం పొందిన జాబితాలో మనతోపాటు మన కుటుంబ సభ్యులు కూడా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు . వ్యాధి లక్షణాలు అయినా 15 రోజులకు మించి దగ్గు, జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం, ఆయాసం, అలసట, తేమడా లో రక్తం పడటం , మెడ చుట్టూ, సంకలో, గజ్జ లో గడ్డలు వంటి ప్రధాన లక్షణాలు ఉన్నవారు గతంలో క్షయ వ్యాధికి మందుల వాడిన వారు , వారి కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారు, 60 సంవత్సరాలు పైబడిన వారు, ఈ వందరోజుల నిక్షయ్ షివిర్ కార్యక్రమంలో పాల్గొని ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని నిర్ధారణ చేయించుకోవాలన్నారు . ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన మందులతో వ్యాధిని తగ్గించుకొని తద్వారా మరణాన్ని నివారించుకోవడంతోపాటు కుటుంబ సభ్యులకు సమాజంలోని ఇతరులకు క్షయ వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చని తద్వారా ఈ వ్యాప్తిని భారత సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించడం సాధ్యపడుతుందని అన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధికి మందులు వాడే ప్రతి వ్యాధిగ్రస్తుడికి వ్యాధి తగ్గేవరకు నిరంతర సూచనలు ,సలహాలు ఇవ్వడంతో పాటు పోషకాహార నిమిత్తం మందులు వాడే కాలానికి ప్రతి నెల 1000 రూపాయలు ఎకౌంట్ లో వేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టి బి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శిరీష, పంచాయతీ సెక్రటరీ, ఏఎన్ఎం దేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివేకానంద జయంతి వేడుకలు

## జిల్లా బార్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తో న్యాయవాదుల పరిషత్ ప్రత్యేక కార్యక్రమాలు




**కొత్తగూడెం లీగల్ ,సూర్య (మేజర్ న్యూస్ )–** ఈ నెల 12న స్వామి వివేకానంద జయంతి వేడుకలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, న్యాయవాదుల పరిషత్ వారు యంగ్ అడ్వకేట్స్ డేను కూడా ఘనంగా జరపనున్నారు. ఈ సందర్భంగా యువ న్యాయవాదులకోసం ప్రత్యేకంగా సెమినార్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. సెమినార్‌లో న్యాయవాదిత్వ రంగంలో యువత ఎదుర్కొనే సవాళ్లు, అవకాశాలు, న్యాయవాదుల పాత్ర, నైతికత, సమాజ సేవ తదితర అంశాలపై ప్రముఖ న్యాయ నిపుణులు వివరణాత్మకంగా ప్రబోధించనున్నారు. ఈ కార్యక్రమం యువ న్యాయవాదులకు నైపుణ్యాలను పెంపొందించడంలో, ప్రేరణను అందించడంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ సందర్భంగా నేడు కోర్టు ఆవరణలో స్వామి వివేకానందుని ఫొటోను ఆవిష్కరించారు. వివేకానందుడి సందేశాలను ప్రేరణగా తీసుకొని యువ న్యాయవాదులు న్యాయరంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలువురు నాయకులు, న్యాయ నిపుణులు పిలుపునిచ్చారు. వివేకానందుడి సూక్తులు, యువతపై ఆయన ఉంచిన విశ్వాసం ఈ రోజు కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చాయి. ఈ కార్యక్రమంలో బార్ ప్రతినిధులు, న్యాయవాదులు, న్యాయవాది పరిషత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సలహా మండలి సభ్యులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టెలికం అడ్వైజరి కమిటీ సభ్యులు బోదాస్ కనకరాజు, రీజనల్ ట్రాన్స్పోర్ట్ అధారిటి కమిటీ సభ్యులు బాదర్ల జోషి రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. తమ శ్రమను గుర్తించి తమకు నామినేట్ పదవులు ఇప్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికై శాసనసభ్యులు కూనంనేని గ్రామస్థాయి సమావేశాలు





**లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)–** లక్ష్మీదేవి పల్లి మండలం దుధ్యా తండా, మునియా తండా, సూర్య తండా,హర్య తండా, గ్రామాల ప్రజలతో లికొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారులి సమావేశం అయ్యారు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి కావలసినటువంటి నిధులు ఈ ప్రాంత ఉపాధి అవకాశాలపై గ్రామస్థాయి సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ దిష్టికి తీసుకు వెళ్తున్నానని మనమంతా గ్రామస్థాయి సమస్యల పట్ల సామరస్యంగా పరిష్కరించుకోవడం కోసం ఒక్కటిగా ఉండాలని, ఎప్పుడూ మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సాధ్యమైనంతవరకు గ్రామస్థాయి సమస్యల పరిష్కారం కోసం నా వంతు నేను కృషి చేస్తానని వారు పేర్కొన్నారు వారితో పాటు ఈ కార్యక్రమంలో లిసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా గారులి లక్ష్మీదేవి పల్లి మండల నాయకులు కంటెం శ్రీనివాస్,దేవరగట్ల రాంబాబు, లగడపాటి రమేష్,మిర్యల రాము తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇల్లందు మోడల్ మార్కెట్ కూరగాయ దుకాణాల గదుల కేటాయింపు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణ నడిబొడ్డులో నిర్మించిన కూరగాయ దుకాణాల గదు ల కేటాయింపు కార్యక్రమం మంగళవారం 11 గంటలకు మోడల్ మార్కెట్లో ప్రారంభమవుతుందని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. ఇప్పటివరకు బయట వ్యాపారాలు చేసుకున్న వారికోసం ప్రత్యేకంగా గదుల కేటాయింపు జరుగుతుందని, వ్యాపారులు ఉదయం 11 గంటలకు మోడల్ మార్కెట్ ప్రాంగణానికి వచ్చి పేర్లు తెలియజేసినచో లాటరీ సిస్టంలో గల కేటాయింపు జరుగుతుందని వారు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ఎండ, వానల్లో , ఫుట్ పాత్ ల పై కూరగాయల వ్యాపారాలు చేసుకుంటున్న వారికి పాలకవర్గం కల్పించిన సువర్ణ అవకాశంగా భావించవచ్చు. ఇదిలా ఉండగా నామమాత్రం కిరాయిలతో వ్యాపారులకు గదులు కేటాయించాలన్న పాలకవర్గ నిర్ణయాన్ని పలువురు పట్టణ ప్రజలు హర్షిస్తున్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకై భవిష్యత్తు పోరాటాలు

### మాజీ ఎంపీ మీడియం బాబురావు




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి ప్రజలను కలుపుకొని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం సీనియర్ నాయకులు మాజీ ఎంపీ మీడియం బాబురావు పిలుపునిచ్చారు. స్థానిక మంచి కంటి భవన్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా హామీలు ఏవి పూర్తిస్థాయిలో అమలు కావట్లేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి పన్నెండు వేలు ఇస్తామని ఇచ్చిన హామీ నుండి ఎలా వైదొలగాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు అనిపిస్తుందని ఆయన ఆరోపించారు. రైతుబంధు ప్రభుత్వం ప్రకటించిన విధంగా కాకుండా కోత విధించడం రైతులను మోసం చేయడమేనని ఆయన ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను సహించలేక ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను బేషరతుగా అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా అగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుకై క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించి భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏజే రమేష్, ఎం జ్యోతి, లిక్కి బాలరాజు, కే బ్రహ్మచారి, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ, కె శ్రీధర్, దొడ్డ రవి, భూక్య రమేష్, వీర్ల రమేష్, కొండబోయిన వెంకటేశ్వర్లు, కాలంగి హరికృష్ణ, తులసిరామ్, ఎస్ లక్ష్మి, సత్య కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకై భవిష్యత్తు పోరాటాలు

### మాజీ ఎంపీ మీడియం బాబురావు




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి ప్రజలను కలుపుకొని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం సీనియర్ నాయకులు మాజీ ఎంపీ మీడియం బాబురావు పిలుపునిచ్చారు. స్థానిక మంచి కంటి భవన్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా హామీలు ఏవి పూర్తిస్థాయిలో అమలు కావట్లేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి పన్నెండు వేలు ఇస్తామని ఇచ్చిన హామీ నుండి ఎలా వైదొలగాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు అనిపిస్తుందని ఆయన ఆరోపించారు. రైతుబంధు ప్రభుత్వం ప్రకటించిన విధంగా కాకుండా కోత విధించడం రైతులను మోసం చేయడమేనని ఆయన ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను సహించలేక ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను బేషరతుగా అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా అగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుకై క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించి భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏజే రమేష్, ఎం జ్యోతి, లిక్కి బాలరాజు, కే బ్రహ్మచారి, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ, కె శ్రీధర్, దొడ్డ రవి, భూక్య రమేష్, వీర్ల రమేష్, కొండబోయిన వెంకటేశ్వర్లు, కాలంగి హరికృష్ణ, తులసిరామ్, ఎస్ లక్ష్మి, సత్య కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## అప్రెంటిస్‌లను ఏ ఏరియా వాళ్ళని ఆ ఏరియాలో ఇవ్వాలి

### జీ.ఎం కు మెమొరండం అందజేసిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థ లో అప్రెంటిస్‌లను ఏ ఏరియా వాళ్ళని ఆ ఏరియాలో అప్రెంటిషిప్ ఇవ్వాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మంగళవారం జీ.ఎంకు మెమొరండం అందజేసారు.అనంతరం రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అప్రెంటిస్ లను 11 ఏరియాలలో తీసుకోవడం జరుగుతుందని, గత ఐదు ఆరు సంవత్సరాల నుండి ఏ ఏరియా వారిని వారి ఏరియాలలోనే తీసుకోవడం జరిగేదన్నారు. కానీ ఇప్పుడు ఎవరి ఏరియాలో వారిని ఇవ్వకుండా ఏరియా మార్చడంతో ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు, కొత్తగూడెం ఏరియా జిఎం శాలెం రాజుకు తెలియజేయడం జరిగిందన్నారు. వారు డైరెక్టర్ (పా), తో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరిస్తారని తెలియజేశారని తెలిపారు. సింగరేణి కార్మికుల పిల్లలు, సింగరేణి ప్రభావిత గ్రామాలలోని చుట్టు పక్కల వాళ్లు ఉన్నారని ,వారికి వచ్చే వేతనం రూ 8వేలు ఉంటుందని, వారు వసతులు సమకూర్చుకోవడానికి వారికి వచ్చే వేతనం వారికి సరిపోదు కావున అప్రెంటిస్ లకు ఎవరి ఏరియాలో వారికే అప్రెంషిప్ ఇవ్వాల్సిందిగా జి.ఎం.కు మెమోరాండం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కోటిరెడ్డి, ఇంజనీర్ అనిల్, ఫిట్ సెక్రటరీ సాగర్, సత్తార్ భాష, లక్ష్మణ్ రాజు, కిషోర్, కృష్ణ, క్రాంతి తదితరులు ఉన్నారు.

## సింగరేణి క్యాలెండర్ను ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థ గత ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా రూపొందించిన కొత్త క్యాలెండర్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ సంస్థ విశిష్టతను మాత్రమే కాకుండా, ఉద్యోగుల శ్రేయస్సు కోసం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందరితో పంచుకోవాలనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ప్రజా భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోకి విస్తరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, సంస్థ ఆధ్వర్యంలో అనేక వినూత్న కార్యాచరణలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కేవలం బొగ్గు ఉత్పత్తుల వరకు మాత్రమే పరిమితం కాకుండా సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు, థర్మల్ విద్యుత్ రంగం, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ తదితర రంగాల్లోకి విస్తరించేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, సంక్షేమాన్ని, గత ఏడాదిగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతో క్యాలెండర్ ను రూపొందించినట్లు సీఎండీ ఎన్.బలరామ్ డిప్యూటీ సీఎంకు వివరించారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగులందరికీ ఈ క్యాలెండర్ను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం కో ఆర్డినేషన్, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎస్డి.ఎం.సుభానీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జూదరులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ ఐ సాయికిషోర్ రెడ్డి..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** దమ్మపేట మండల పరిధిలోని గత మూడు సంవత్సరముల నుండి అనేక నేరాలకు పాల్పడిన వ్యక్తులకు మంగళవారం స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. కోడి పందాలు, పేకాట, కోడి కత్తులు తయారీ వంటి నేరాలకు పాల్పడిన 80 మంది వ్యక్తులను మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి బైండోవర్ కేసులు చేశారు. అనంతరం ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పండగ రోజులను ఆసరా పెట్టుకొని ఎటువంటి జోధాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మండలంలో ఎటువంటి జోధాలకు పాల్పడిన 100 కు డయల్ చేసి స్థానిక పోలీసు కు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.